01 page 16_01 page 16.qxd 16-05-2026 AM 12:01 Page 1

కర్నూలు | నంద్యాల
వార్త
16 మే 2026 శనివారం పేజీలు 4

# ప్రజల అర్జీల స్వీకరణలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

**: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు షైనింగ్ స్టార్ పురస్కారాల ప్రదానం**

**బనగానపల్లె, మే 15 ప్రభాతవార్త :**
ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వినతులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు. గురువారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు బనగానపల్లె పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో వివిధ వర్గాల ప్రజల నుంచి వచ్చిన పలు అర్జీలను మంత్రి స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని, సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని



సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. న్యాయబద్ధమైన సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని బాధితులకు హామీ ఇచ్చారు. అర్జీల స్వీకరణ కార్యక్రమంలో మంత్రి స్పందించిన తీరుపై ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల కోసం గతంలో నిర్వహించిన "షైనింగ్ స్టార్స్" కార్యక్రమానికి వివిధ కారణాలతో హాజరు కాలేకపోయిన విద్యార్థులకు మంత్రి ప్రత్యేకంగా నగదు పురస్కారాలు, ప్రశంస పత్రాలు, మెమొంటోలు అందజేశారు. తన సొంత నిధుల నుంచి ఒక్కో విద్యార్థికి రూ.10,000 నగదు బహుమతిని ప్రదానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# పన్ను వసూళ్లలో.. కఠిన చర్యలు..!

**: పన్ను చెల్లింపులపై సమగ్ర తనిఖీలు**
**: నిషేధిత ఆస్తుల జాబితాపై ఆదేశాలు**

**కర్నూలు, మే 15, ప్రభాతవార్త :**
జిల్లాలో పన్ను చెల్లింపుదారులు సక్రమంగా జీఎస్టీ చెల్లించేలా కఠిన చర్యలు తీసుకోవాలని, ఎలాంటి జాప్యం లేకుండా పన్నుల వసూళ్ల ప్రక్రియ కొనసాగాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో వాణిజ్య పన్నుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జీఎస్టీ కోఆర్డినేషన్ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లాకు ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయ మార్గాలను బలోపేతం చేయడంతో పాటు పన్ను వసూళ్లలో పారదర్శకత పెంచాలని కలెక్టర్ స్పష్టం చేశారు. 202627 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన జీఎస్టీ ఆదాయ లక్ష్యాలను సాధించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జీఎస్టీ బకాయిదారుల పాన్ నంబర్లకు అనుసంధానమైన అన్ని బ్యాంక్ ఖాతాల వివరాలను సేకరించి వెంటనే ఫ్రీజ్ చేయాలని ఎల్డీఎంకు ఆదేశించారు. బకాయిదారుల నుంచి రికవరీలు లేదా రెవెన్యూ రికవరీ చట్టం కింద వేలం ప్రక్రియ చేపట్టే సమయంలో పోలీసు శాఖ పూర్తి సహకారం అందించాలని సూచించారు. జీఎస్టీ అధికారులు అందించే నిషేధిత ఆస్తుల జాబితాను వెంటనే రిజిస్ట్రేషన్ శాఖ నమోదు చేసి తదుపరి లావాదేవీలను నిరోధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పీఆర్, ఆర్ అండ్ బీ,



ఆర్‌డబ్ల్యూఎస్, ఏపీఎంఎస్ఐడీసీ వంటి శాఖల కాంట్రాక్టర్లు క్రమం తప్పకుండా పన్నులు చెల్లిస్తున్నారా లేదా అన్న వివరాలను సేకరించి సమీక్షించాలని ఆదేశించారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాంప్లెక్స్‌లలో అద్దెకు ఉన్న షాపుల యజమానులు పన్నులు చెల్లిస్తున్నారా లేదా అనే అంశాన్ని ప్రత్యేకంగా పరిశీలించాలని పేర్కొన్నారు. పన్నులు సక్రమంగా చెల్లించని వారిపై భారీ జరిమానాలు విధించబడతాయని కలెక్టర్ హెచ్చరించారు. ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు వృత్తి పన్ను చెల్లింపులపై వివరాలు సేకరించాలని డీఈఓకు, డాక్టర్లు మరియు డయాగ్నస్టిక్ ల్యాబ్‌లు పన్ను చెల్లింపులపై సమగ్ర తనిఖీలు నిర్వహించాలని కమర్షియల్ టాక్స్ శాఖ అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో కమర్షియల్ టాక్స్ జాయింట్ కమిషనర్ నీరజ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, పరిశ్రమల శాఖ జీఎం అశోక్ కుమార్, జిల్లా పరిషత్ సీఈఓ రమణ రెడ్డి, డీఎస్ఓ రాజా రఘువీర్, ఎల్డీఎం మోహన్, డీఈఓ సుధాకర్, సర్వ శిక్ష అభియాన్ పీఓ లోకరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రేకుల షెడ్డులోనే.. విద్యాపాఠాలు..!?

- వేసవి సెలవుల్లో ముందస్తు పదవ తరగతి క్లాసులు ప్రారంభం.
- ఆత్మకూరు ప్రాంతంలో 42కు పైగా ప్రైవేటు పాఠశాలలు.
- ముందస్తు అడ్మిషన్లతో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం.
- లక్షల్లో ఫీజుల దోపిడీని.. అరికట్టేది ఎవరు..?

**వేసవి సెలవులు ఇచ్చారనే సంతోషం విద్యార్థులకు లేకుండా పోయింది. 365 రోజులు సంవత్సరకాలం పాటలు చెబుతూ విద్యార్థులకు మానసిక ఒత్తిడితో చదువులను అభ్యసిస్తున్న ఈ రోజుల్లో ఉన్నత పాఠశాలలు ప్రభుత్వాల ప్రభుత్వాలు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చేసి విద్యార్థిని విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పిల్లలు బడిలో చేరాలి పెద్దలు పనికి వెళ్లాలి అనే నినాదంతో ముందుకు వెళుతున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రైవేట్ పాఠశాలల యాజ మాన్యాలు విద్యార్థులకు 10వ తరగతి పేరుతో ముందస్తు పాఠ్యపుస్తకాలు అందించి చదువుల ఒత్తిడిని చేస్తున్న తీరుపై పలు విద్యార్థి సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంవత్సరాలు తరబడి రేకుల షెడ్డులోని విద్యా పాఠాలు నేర్చుకోవలసి వస్తుంది.**

**ఆత్మకూరు మే 15 ప్రభాతవార్త :**
ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పుట్టగొడుగుల్లాగా రోజుకు ఒక పాఠశాల ఆత్మకూరులో వెలుస్తుంది. మొత్తం పట్టణంలో 42 కు పైగా పాఠశాలలు ఉంటే అందులో కొన్ని పాఠశాలలు మాత్రమే ఆర్ సి బిల్డింగులు తప్ప మిగతా అన్ని రేకుల షెడ్యూల్లోని విద్యా పాఠాలు నేర్చుకోవలసిన దుస్థితి నెలకొంది. వేలకు వేల ఫీజులు కట్టి కార్పొరేట్ విద్య అంటూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ పాఠశాలల


ఫైల్ ఫోటో

యాజమాన్యాలు ప్రైవేట్ స్కూళ్లలో ఆట స్థలాలు లేక మరుగుదొడ్లు లేక టాయిలెట్స్ లేక విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చదువుతో వ్యాపారం చేస్తున్న ఈ రోజుల్లో ప్రైవేటు పాఠశాలల్లోనే యూనిఫామ్ బెల్ట్ బూట్లు పాఠ్యపుస్తకాలు నోటుబుక్కులతో సహా అన్ని ఆ ప్రైవేట్ పాఠశాలల్లోనే కొనుగోలు చేయవలసి ఉంటుంది. ర్యాంకుల కోసం విద్యార్థిని విద్యార్థులను చదువుల పేరుతో పాఠశాలల మొదటి స్థానం రావాలనే ఉద్దేశ్యంతో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు చదువుల పేరుతో మానసిక ఒత్తిడికి విద్యార్థులను గురి చేస్తున్నారు. సరైన తరగతి గదులు లేక రేకుల షెడ్యూల్ అనే నిర్మించుకొని పాఠశాలలు ప్రభుత్వంచే గుర్తింపబడిన ప్రైవేటు పాఠశాలలుగా గుర్తింపు ఉంది అని చెప్పుకొని విద్యార్థులను వారి చదువులను రేకుల షెడ్డుల మధ్యలోనే మగ్గగొడుతున్నారు. బస్సుల ఫీజులు పరీక్ష ఫీజులు చదువుల ఫీజులు కట్టలేక విద్యార్థుల తల్లిదండ్రులకు నడ్డి విరిగిపోతుంది. పేరుకు మాత్రం పెద్దపెద్ద భవనాలను ఏర్పాటు చేసుకొని కార్పొరేట్ విద్యను అందిస్తామని చెబుతున్న పాఠశాలలో కూడా చివరకు రేకుల షెడ్డులతోనే పాఠశాలలు దర్శనమిస్తున్నాయి. ఆత్మకూరు పట్టణ ప్రాంతంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలకు అనుమతులు ఇస్తూ పుట్టగొడుగుల రోజుకో పాఠశాల వెలుస్తుంది. విద్యార్థుల చదువుల పేరుతో వారి జీవితాలతో...

• వివరాలు 2లో

## మహానందీశ్వరుని సన్నిధిలో మంత్రి బీసీ, ఎమ్మెల్యే బుడ్డా



**మహానంది, మే 15, ప్రభాతవార్త:**
మహానందీశ్వరుని సన్నిధిలో రాష్ట్ర రోడ్డు భవనాలు, మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి, శ్రీశైల నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డిలు పూజలు నిర్వహించారు. శుక్రవారం మహానందికి వచ్చిన వారికి ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి స్వాగతం పలికారు. అనంతరం శ్రీకామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అనవాయితీ ప్రకారం కళ్యాణమండపంలో వేదపండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వర్‌శర్మ, శాంతారామ్ భట్‌ల వేదమంత్రోచ్చరణల మధ్య ఈవో శ్రీనివాసరెడ్డి కందువా కప్పి స్వామివారి చిత్రపటంతో పాటు ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఏఈవో మధు, టెంపుల్ సూపరింటెండెంట్ సుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు.

## ఆదోనిలో భారీ క్రికెట్ బెట్టింగ్ గుట్టురట్టు

**: రూ.6.72 లక్షల నగదు స్వాధీనం..**
**: 9 మంది అదుపులో**
**: బెట్టింగ్ నిర్వహించే వారిని ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టం : టూ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి**

**ఆదోని క్రైమ్, మే15 ప్రభాతవార్త :**
ఆదోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీగా నిర్వహిస్తున్న క్రికెట్ బెట్టింగ్ వ్యవహారంపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. టూ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన ప్రత్యేక దాడుల్లో బెట్టింగ్ నిర్వాహకులతో పాటు బెట్టింగ్ ఆడుతున్న పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, దాడుల సమయంలో మొత్తం రూ.6,72,000 నగదును 12 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఇప్పటివరకు 9 మందిని అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. ఇంకా ఈ వ్యవహారానికి సంబంధించి పలువురు పరారీలో ఉన్నారని, వారిని కూడా త్వరలో అరెస్టు చేస్తామని పేర్కొన్నారు. క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న వారిని ఎవరినైనా సరే వదిలిపెట్టే ప్రసక్తి లేదని సీఐ స్పష్టం చేశారు. ఆదోని ప్రాంతానికి చెందిన కొందరు వ్యక్తులు నెల్లూరు, ప్రకాశం, బెంగళూరు, గోవా తదితర ప్రాంతాలకు వెళ్లి బెట్టింగ్ కార్యకలాపాల్లో పాల్గొంటున్నట్లు గుర్తించామని తెలిపారు. అలాంటి వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బెట్టింగ్ అక్రమ కార్యకలాపాల పై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, యువతను నాశనం చేసే బెట్టింగ్ సంస్కృతిపై కఠినంగా వ్యవహరిస్తామని సిఐ రాజశేఖర్ రెడ్డి హెచ్చరించారు.



## ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యం

- ఒక్కరోజే 450 ఆర్జీలు స్వీకరణ
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా
- ఫిర్యాదులు లేని ఆళ్లగడ్డే లక్ష్యం
- ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ

**ఆళ్లగడ్డ, మే 15, ప్రభాతవార్త:**
ఒక్కనెలలో నాలుగు శుక్రవారాల పీజీఆర్ఎస్ లో స్వీకరించిన ప్రజల ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అధికారులను అదేశించారు. శుక్రవారం ఆళ్లగడ్డ పట్టణంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి, ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియతో కలిసి ప్రజల నుండి నేరుగా వినతులు, ఫిర్యాదులు సమస్యలకు సంబంధించిన ధరఖాస్తులను స్వీకరించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ప్రతిసోమవారం నిర్వహించే పీజీఆర్ఎస్ కార్యక్రమానికి దూర ప్రాంతాల ప్రజలు రావడంతో ఇబ్బందులు ఎదురవుతున్నందున ప్రజలకు మరింత చేరువగా సేవలు అందించేందుకు ప్రతిశుక్రవారం నియోజకవర్గ స్థాయిలో ప్రజాసమస్యల పరిష్కారవేదికలు నిరంతరాయంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను వాటి స్వభావాన్ని బట్టి ఒక్కరోజు నుండి గరిష్టంగా 21 రోజుల్లోపు పరిష్కరించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ఎన్నికల నియోజకవర్గాల వారిగా ఈకార్యక్రమం అమలు చేస్తున్నామని అందులో భాగంగా మొదటిసారి ఆళ్లగడ్డ నియోజకవర్గంలో నిర్వహించిన ఈకార్యక్రమానికి విశేషస్పందన వచ్చిందన్నారు. ఒక్కరోజే సుమారు 458 ఆర్జీలు అందాయని, వాటన్నింటిని స్కాన్ చేసి సంబంధిత అధికారుల లాగిన్‌లకు పంపుతున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ప్రజల నుండి అందిన ఫిర్యాదుల్లో దాదాపు 60 శాతం భూ వివాదాలకు సంబంధించినవే అని 25 శాతం అభివృద్ధి పనులు, రహదారులు, కల్వర్టులు, పాఠశాలల స్థల సమతలీకరణ, శ్మశానవాటికలు వంటి అంశాలపై ఉన్నాయని తెలిపారు. మిగిలిన పది నుండి 15 శాతం వరకు వృద్దాప్య, వికలాంగుల పెన్షన్లు, సదరం స్లాట్‌లకు సంబంధించినవి అన్నారు. అలాగే మొదటి, రెండవ శుక్రవారాల్లో ప్రజల నుండి ఆర్జీలు స్వీకరించి మూడవ శుక్రవారం నాటికి వాటి పరిష్కారానికి చర్యలు పూర్తిచేయాలని, నాల్గవ శుక్రవారం నిర్వహించే సమీక్షలో ఎన్ని కేసులు పరిష్కరించామో, ఎన్ని పట్టాలు పంపిణిచేశామో సమగ్రంగా పరిశీలిస్తామని కలెక్టర్ తెలిపారు. ఫిర్యాదులు లేని ఆళ్లగడ్డ సమస్యలు లేని ఆంధ్రప్రదేశ్‌ను చూడాలన్నదే తమ లక్ష్యమని అకాంక్షించారు. ప్రజల సమస్యలు వినేందుకు వరుసగా నాలుగు శుక్రవారాలు జిల్లా యంత్రాంగం మొత్తం ఆళ్లగడ్డకు రావడం ఆనందంగా ఉందన్నారు. కలెక్టర్, ఆర్డీఓ, డీఎస్పీ, వివిధశాఖల అధికారులకు, పోలీస్ సిబ్బందికి భూమా అఖీల ప్రియ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## తెలుగుదేశం ప్రభుత్వంలోనే.. రాయలసీమ అభివృద్ధి



**- మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి**

**మహానంది, మే 15, ప్రభాతవార్త:**
తెలుగుదేశం ప్రభుత్వంతోనే రాయలసీమ అభివృద్ధి చెందిందని రాష్ట్ర రోడ్డు, భవనాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మహానంది పుణ్యక్షేత్ర పరిసర ప్రాంతం నుండి బోయలకుంట్ల మెట్ట వరకు నూతనంగా రూ.7.48 కోట్లతో నిర్మించిన రహదారిని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పేదల పార్టీ అన్నారు. కక్షలతో కూరుకుపోయిన రాయలసీమను ప్రేమ అప్యాయతలతో ఉండేలా మార్పుతీసుకురావడం ఒక్క తెలుగుదేశం పార్టీకే దక్కిందన్నారు. శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు మక్కువ చూపుతున్నారని తెలిపారు. ఎక్కడే గానీ చిన్న గుంత లేకుండా రహదారులు నిర్మిస్తామన్నారు. బుక్కాపురం నుండి తిమ్మాపురం వరకు రోడ్డును ఏర్పాటు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కంచర్ల శివశంకర్ చౌదరి, క్లస్టర్ ఇంచార్జ్ మౌలిశ్వర్‌రెడ్డి, నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు శామల జనార్ధన్ రెడ్డి, తహశీల్దార్ రమాదేవి, డిఆర్డీఏ ఏపీఎం తిరుపాల్‌రెడ్డి, రోడ్డు రవాణాశాఖ అధికారులు రాజా సుదర్శన్‌రెడ్డి, బీసీ సంక్షేమ సంఘం నాయకులు లక్ష్మీనారాయణ గౌడ్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బుజ్జిబుజ్జి మాటలు దూరం బెత్తంతో..అక్షరాలు..!

**: అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారిని చితగబాదిన కార్యకర్త**

**నంద్యాల, మే 15, ప్రభాతవార్తప్రతినిధి :**



అంగన్‌వాడి కేంద్రాలు చిన్నారులకు మాట నడక, అక్షరాలు నేర్పాలి, వచ్చిరాని మాటలతో ఉన్న చిన్నారులను తల్లిదండ్రు అంగన్‌వాడీ కేంద్రము చేర్పిస్తారు. అక్కడ వారు బుజ్జి బుజ్జి మాటలు, బొమ్మలు చూపిస్తు వారు చేసే అల్లరిన భరిస్తు ఎంతో ఓర్పుతో వారికి అక్షర జ్ఞానము నేర్పాలి కాని ఇక్కడ ఓ అంగన్‌వాడీ కార్యకర్త వాటిని అన్నింటిని దూరము పెట్టి 8,9 తరగతులు చదివే పిల్లల మాదిరాగా చిన్నారికిన చితకబాదడముతో అ చిన్నారి రోదిస్తు ఇంటికి చేరుకుని బిక్కుబికుమంటుండగా తల్లి దండ్రు అరా తీయడము కర్యకర్త చేసి ఘన కార్యము బయట పడింది. ఇలాంటి సంఘటన పాములపాడు మండలంలోని నాంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలోకి వెళ్లితే పాములుపాడు మండలం నాంపల్లి గ్రామంలో అంగన్‌వాడి కర్యకర్తగ పుల్లమ్మఅనే మహిళ విదులు నిర్వహిస్తున్నారు. ఈ అంగన్‌వాడీ కేంద్రానికి గ్రామానికి చెంది ఇతప పిల్లల మాదిరిగనే నరేంద్దరెడ్డి శర్వాని దంపతులు కుమార్తె భవిష్యను అంగన్‌వాడీ కేంద్రానికి పంపుతున్నారు. అయితే రోజులాగే కేంద్రానికి వెళ్లిన భవిష్య మద్యహ్నముభయం భయంతో ఇంటికి చేరింది.దీనితో తల్లిదండ్రులు అరా తీయగా కర్యాకర్త బుజ్జ బుజ్జ మాలు దూరము పెట్టి ఏకంగా బెత్తతో చదవులు చెప్పి వీపుపై చితక బాదడము జరిగింది దీనిలో రెండునర ఏళ్ల చిన్నారి వీపు మొత్తంఎర్రగ కంది పోవడము జరిగింది. దీనికి గమనించి తల్లిదండ్రు కార్యకర్తను మందలించారు. అయితే పాఠశాలల్లోనే బెత్తం చదవుకులకు స్వప్తి పలికన ఈ రోజుల్లో ఏకంగా రెండు సంవత్సరాలు చిన్నారిని అంగన్‌వాడి కార్యకర్త పుల్లమ్మ బెత్తంకు పని చెప్పడము ఏమిటని ప్రశ్నిస్తున్నారు. దీనిపై వారు జిల్లా అదికారులకు పిర్యాదు చేయనున్నారు. మొత్తం మీద వచ్చిరాని మాటలు బుడి బుడినడకలతో అంగన్‌వాడి కేంద్రానికి వెళ్లితే చితకబాదడము ఏమిటి దీనిపై విచారణ జరిపించాలని తల్లిదండ్రుడు జిల్లా స్థాయి అదికారులను కోరుతున్నారు.

## మంత్రిపై వైసీపీ నేత బైరెడ్డి చేసిన ఆరోపణలను.. ఖండించిన ఎంపీ

**కర్నూలు మే 15 ప్రభాతవార్త ప్రతినిధి :**
రాష్ట్ర మంత్రి టీ.జీ భరత్ గుప్త పై వైసీపీ నేత బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి చేసిన ఆరోపణలను కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు ఖండించారు.. నగరంలోని ఎంపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి నేర చరిత్ర ప్రజలకు తెలుసన్నారు...మంత్రి టీ.జి భరత్ గుప్తా పై సిద్ధార్థ రెడ్డి నిరాదారమైన వ్యాఖ్యలు చేసారాని, వాటి పై చట్ట పరంగా న్యాయ పరంగా చర్యలు



తీసుకుంటామన్నారు ...ఇక ప్రశాంతంగా ఉన్న కర్నూలు లో వైసీపీ నేతలు అలజడి, అరాచకాలు సృష్టిస్తూ పార్టీ ఉనికి కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు... రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి కోసం వైసీపీ చేస్తున్న కుట్రలను ప్రజలు గమనించాలని కోరారు..ఇక ఐదేళ్ళు అధికారంలో ఉన్న జగన్ ప్రభుత్వం రాష్ట్రానికి రాజధాన్ని లేకుండా చేసారని.. సీ.ఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపెందుకు కృషి చేస్తున్నారని ఎంపీ తెలిపారు...

## నేటి నుండి ఆయాల ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాలు

**నందికొట్కూరు, మే 15, ప్రభాతవార్త:**
నేటి నుండి ఈ నెల 30 వ తేదీ వరకు నందికొట్కూరు ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడీ ఆయాల ఆధ్వర్యంలో నిర్వహించబడుతాయని ఐసిడియస్ అధికారులు తెలిపారు. ప్రతి ఏడాది వేసవి సెలవులు కారణంగా మే నెలలో 1వ తేదీ నుండి 15వ వరకు ఆయాలకు సెలవులు 16 నుండి 30 వ తేదీ వరకు అంగన్వాడీ కార్యకర్తలకు సెలవులు ఉంటాయని అధికారులు తెలిపారు. నందికొట్కూరు పట్టణంలో 32 కేంద్రాలు, ప్రాజెక్టు పరిదిలో 255 అంగన్వాడీ కేంద్రాలలో ఆయాలు నిర్వహిస్తారని వారు తెలిపారు.




## బావిలో పడిన.. 50 బర్రెలు

**- రెండు మృతి**
**- క్రైయిన్ సహాయంతో 39 బర్రెలు బయటకు వెలికితీత**
**- కొనసాగుతున్న సహాయక చర్యలు**



**పాములపాడు, మే 15, ప్రభాతవార్త:**
కృష్ణారావుపేట బన్నూరు మధ్యలో ఉన్న లక్ష్మీరెడ్డి బావిలో దాదాపుగా 50 బర్రెలు ఎండతాకిడికి నీరు తాగేందుకు వెళ్లి బావిలోపడి బావిలో నుండి బయటకు రాలేకపోయాయి. సాయంత్రం అయ్యేవరకు బర్రెలు ఇంటికి రాకపోవడంతో చుట్టుపక్కల పరిశీలించగా బావిలోపడిన బర్రెలను చూసి హుటాహుటిన పోలీసులకు సమాచారం అందించి ప్రొక్కులైనర్, మిషన్ల సహాయంతో 39 గేదెలను బయటకు తీశారు. సంఘటన స్థలానికి పాములపాడు ఎస్ఐ తిరుపాలు చేరుకొని గేదెలను బయటకు తీసుకుందేకు సహాయక చర్యలు చేపట్టారు.

# మద్దతు ధరల నిర్ణయాన్ని పునఃసమీక్షించాలి..!

**- డా.స్వామినాథన్ సిఫార్సుల ప్రకారం మద్దతు ధర ప్రకటించి చట్టబద్ధత కల్పించాలి**




**కర్నూలు మున్సిపల్, మే 15, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు ఏమాత్రం రైతాంగానికి గిట్టుబాటు కాదని, పెరుగుతున్న సాగు ఖర్చులు దృష్టిలో పెట్టుకొని మద్దతు ధర ప్రకటించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమయిందని ఆంధ్ర ప్రదేశ్ కౌలురైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి జమలయ్య కేంద్ర ప్రభుత్వ విధానాలపై ధ్వజమెత్తారు. శుక్రవారం సిపిఐ కార్యాలయంలో ఏపీ కౌలు రైతుల సంఘం, ఏపీ రైతు సంఘాల జాయింట్‌గా విలేఖరుల సమావేశంలో కౌలు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి జమలయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శులు నాగేంద్రయ్య, పంపన్ గౌడ్, కె తిమ్మయ్య, రైతు సంఘం నాయకులు చదువుల కాశీనాద్, బి రాముడు, కురువ ప్రతాప్ తదితరులు పాల్గొన్న సమావేశంలో పి జమలయ్య మాట్లాడుతూ క్వింటా ధాన్యానికి సి2ప్లస్ 50శాతం కలిపితే రూ.3662గా ఉండాలి కానీ రూ.2441గా నిర్ణయించారని దీని వల్ల ప్రతి క్వింటాకు రూ.1221 నష్టం జరుగుతుందన్నారు. క్వింటా పత్తికి రూ.12,401 నిర్ణయించాలి కానీ రూ.8,267గా నిర్ణయించి చేతులు దులుపుకు న్నారని దీంతో ప్రతి క్వింటాకు రూ.4,134లు రైతులకు నష్టమన్నారు. వేరుశెనగ క్వింటాకు రూ.12,400లు నిర్ణయించాల్సి ఉండగా కేవలం రూ.8,267గా నిర్ణయించారన్నారు. మొక్కజొన్న క్వింటాకు రూ.3,474 నిర్ణయించాల్సి ఉండగా రూ.2,410లు నిర్ణయించి ప్రతి క్వింటాకు రూ.1064 నష్టం చేస్తున్నారన్నారు. అన్ని పంటలకు పెరిగిన ఉత్పత్తి ఖర్చులను దృష్టిలో పెట్టుకొని స్కేల్ అఫ్ ఫైనాన్స్ ప్రకారం సున్నా వడ్డీకే పంట రుణాలు అందిచే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. కౌలు రైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె తిమ్మయ్య మాట్లాడుతూ గ్రామసభలు నిర్వహించి భూ యజమానితో ప్రమేయం లేకుండా కౌలు రైతులందరికి కౌలు గుర్తింపుకార్డులు జారీచేయాలని అన్నదాత సుఖీభవ పథకం అమలు చేయాలని కోరారు.

## 26 మందికి ఎల్ఆర్ఎస్ ప్రొసిడింగ్స్..

**కర్నూలు మున్సిపల్, మే 15, ప్రభాతవార్త:**



నగరంలోని అనధికార లేఅవుట్‌ల క్రమబద్దీకరణ కోసం నగరపాలక సంస్థ నిర్వహిస్తున్న ఎల్ఆర్ఎస్ మేళాకు శుక్రవారం 26 ప్రొసిడింగ్స్ జారీచేశారు. తద్వారా సుమారు రూ.20 లక్షల వరకు ఫీజులు వసూలు చేశారు. పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్ ధరఖాస్తులు పరిష్కరించేందుకు శుక్ర, శనివారాల్లో ఈ మేళా నిర్వహిస్తున్నట్లు అధికారలు తెలిపారు. ఇంచార్జి సిటి ప్లానర్ వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష పాల్గొన్నారు.

## పెంచిన ఇంధన ధరలు ఉపసంహరించుకోవాలి : సిపిఎం



**కొత్తపల్లి, మే 15, ప్రభాతవార్త:** పెంచిన డీజిల్, పెట్రోల్ ధరలు ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు వి యేసురత్నం, కొత్తపల్లి మండల కార్యదర్శి ఎన్ స్వాములు డిమాండ్ చేశారు. ప్రపంచంలోని అన్నిదేశాల్లో పెట్రోల్ ధరలు పెరుగుతుంటే మనదేశంలో పెట్రోల్, డిజిల్ పెరగలేదని ఈదేశం బిజెపి వల్లనే అభివృద్ధి చెందుతుందని ఎన్నికల్లో ప్రచారం చేసి ఓట్లు దండుకున్న బిజెపి ఏరుదాటక ముందు ఓడమల్లన్న, ఏరుదాటిన తరువాత బోడి మల్లన్న అనేవిధంగా ఎన్నికలు అయిపోయిన మరుక్షణమే పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి కార్పొరేట్లకు దాసుడిని అని నిరూపించుకున్నారన్నారు. ఇప్పటికే కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర రూ.3 వేలకు పెంచి బిజెపి ప్రభుత్వం మరోసారి ప్రజలపై ధరల భారం మోపి కార్పొరేట్లకు ప్రజల సొమ్మును దోచిపెడుతుందని ఆరోపించారు. ఇప్పటికే కాంప్లెక్ ఎరువుల ధరలు రూ.300లు పెంచి ఇప్పుడు పెట్రోల్, డిజిల్ ధరలుపెరగడం వల్ల ఎరువుల ధరలతో పాటు నిత్యావసర వస్తువుల ధరలు మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ఇప్పటికైనా సబ్కా సాత్, సబ్కా వికాస్ అని చెబుతున్న నరేంద్ర మోడీ దేశ ప్రజలను మోసం చేయకుండా ప్రజలందరి సంక్షేమ కోరుకున్నట్లయితే పెంచిన పెంట్రోల్, డిజిల్ ధరలతో పాటు ఎరువుల ధరలను కూడ ఉపసంహరించుకోవాలన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారం కోసమే జనబాట



**వెల్దుర్తి, మే 15, ప్రభాతవార్త :** విద్యుత్ సమస్యల పరిష్కారం కోసమే కరెంటోళ్ళ జనబాట కార్యక్రమమని విద్యుత్ ఏడి సుబ్బన్న తెలిపారు. మండలంలోని రామళ్లకోట గ్రామంలో శుక్రవారం జనబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలో తిరుగుతూ విద్యుత్ సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సబ్సిడీపై సోలార్ ను ప్రభుత్వం ఇస్తుందని వినియోగదారులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాధవస్వామి, విద్యుత్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు

## ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ట్రైని డిప్యూటీ కలెక్టర్



**వెల్దుర్తి, మే 15, ప్రభాతవార్త :** వెల్దుర్తి ఎంపీడీవో కార్యాలయాన్ని శుక్రవారం ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ప్రియంవద ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. వెల్దుర్తి స్వర్ణ గ్రామం 1ని పరిశీలించారు. ఎస్ జి ఎస్ డబ్ల్యూ కార్యకలాపాలు కొనసాగుతున్న సర్వేలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో చంద్రశేఖర్ రెడ్డి, డిప్యూటీ ఎంపిడివో రవి కిషోర్, ఏవో లలిత, ఈవో లక్ష్మీనాథ్ సిబ్బంది పాల్గొన్నారు

## ప్రభుత్వ బడిలో చేర్పించండి :ఎంఈఓ ఇందిర



**వెల్దుర్తి, మే 15, ప్రభాతవార్త :** పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని ఎంఈఓ 1 ఇందిర తల్లిదండ్రులకు సూచించారు. మండలంలోని పుల్లగుమ్మి గ్రామంలో బడి పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆమె అక్కడి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పిల్లలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. స్థానిక హైస్కూల్ లో ఆమె రెమెడియల్ తరగతులు నిర్వహించారు

## ఎస్సీ కార్పొరేషన్ భూములను కాపాడాలి..



**కర్నూల్ హాస్పిటల్, మే 15, ప్రభాతవార్త :** కర్నూలు నగరంలోని ఎస్సీ కార్పొరేషన్ డి సి హెచ్ ఎస్ లీడర్లు అధికారులను కలవడం జరిగిందిడోన్ మండలం కొత్తకోట గ్రామంలో ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కోళ్ల ఫారాల కోసం కొనుగోలు చేసిన భూములు కబ్జాకు గురయ్యాయని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి సి. మహేష్, జిల్లా అధ్యక్షుడు రామచంద్ర ఆరోపించారు. 30 మంది దళితుల జీవనోపాధి కోసం 9.31 ఎకరాల భూమిని కొనుగోలు చేసి షెడ్లు నిర్మించి ఇచ్చారని తెలిపారు. సర్వే నంబర్లు 341, 337లోని సుమారు 6 ఎకరాల భూమిని తప్పుడు రిజిస్ట్రేషన్ పత్రాలతో ఆక్రమించుకున్నారని వారు పేర్కొన్నారు. రీ సర్వే సమయంలో కూడా భూ కబ్జాదారులకు అనుకూలంగా అధికారులు వ్యవహరించారని ఆరోపించారు. ఎస్సీ కార్పొరేషన్ భూములను వెంటనే రీ సర్వే చేసి అసలు లబ్ధిదారులకు లేదా కార్పొరేషన్‌కు అప్పగించాలని డిమాండ్ చేశారు. లేకపోతే భూములు తిరిగి దక్కే వరకు ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## త్వరలో రైతులకు పాసు పుస్తకాలు అందజేస్తాం

**: రీ - సర్వే డీటీ సరస్వతమ్మ..**



**మంత్రాలయం, మే 15, ప్రభాతవార్త;** మండల పరిధిలోని బూదూరు గ్రామ రైతులకు త్వరలో నూతన పట్టాదారు పాసు పుస్తకాలు అందజేస్తామని రీ-సర్వే డీటీ సరస్వతమ్మ అన్నారు. శుక్రవారం తహసీల్దార్ రమాదేవి ఆదేశాల మేరకు గ్రామంలోని రైతులకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రీ సర్వే డీటీ సరస్వతమ్మ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న 1163 మంది రైతులకు చెందిన సుమారు 2997 ఎకరాల భూములను రీ-సర్వే చేశామన్నారు. రైతులకు ఏమైనా అనుమానాలు ఉంటే గ్రామ వీఆర్వోను సంప్రదించాలన్నారు. కావునా రైతులు ఎవరు కూడా అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో అల్లాబకాష్, గ్రామ సర్వేయర్ పురుషోత్తం, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## మహానాడును విజయవంతం చేయండి

**- మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ**



**బేతంచెర్ల, మే 15, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ అవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించుకునే మహానాడును విజయవంతం చేసేందుకు నియోజక వర్గం నుండి అధిక సంఖ్యలో తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయం నందు మండలకన్వీనర్ యల్ల నాగయ్య ఇతర నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈనెల 19న నియోజకవర్గ కేంద్రమైన డోన్‌లో జరిగే మినీ మహానాడును విజయవంతం చేసేందుకు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. అలాగే నెల్లూరు జిల్లాలో ఈనెల 27,28,29న జరిగే మహానాడును విజయవంతం చేయాలన్నారు. ఇందుకు గాను గ్రామాల వారికిగా పార్టీ శ్రేణులను సంసిద్ధులను చేయాలని ఆమె హితవు పలికారు. ఈసమావేశంలో న్యాయవాది భాస్కర్‌రెడ్డి, బుగ్గన ప్రభాకర్‌రెడ్డి, భీమేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఏపీఆర్ఎస్ ఎంట్రెన్స్‌లో అగ్రహారం విద్యార్థి ప్రభంజనం



**మద్దికెర, మే 15, ప్రభాతవార్త;** మండల పరిధిలోని అగ్రహారం గ్రామానికి చెందిన బందెల ఆనంద్‌కుమార్ కుమారుడు అజిత్ చంద్రకుమార్ ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాసంస్థల సొసైటీ ఐదో తరగతి ప్రవేశం కోసం నిర్వహించిన పోటీ పరీక్షలో వంద మార్కులకు గానూ 91 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో 76వ ర్యాంకు సాధించాడు. పోటీ పరీక్షల్లో మంచి మార్కులు రావడంతో ఉపాధ్యాయులు, బంధువులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## రాంకో ఫ్యాక్టరీ కాలుష్య బాధిత రైతులకు న్యాయం చేయాలి

**: మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డితో సీపీఐ, రైతు సంఘం నేతల చర్చలు..**



**బనగానపల్లె, మే 15, ప్రభాతవార్త :** కొలిమిగుండ్లలోని రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ కాలుష్యంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ సీపీఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్థన్ రెడ్డితో చర్చలు జరిపారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కే. రామాంజనేయులు, నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు ఆధ్వర్యంలో రైతులతో కలిసి మంత్రిని కలిసి సమస్యలను వివరించారు. అనంతరం బనగానపల్లె పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో మండల కార్యదర్శి శివయ్య అధ్యక్షతన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కే. రామాంజనేయులు మాట్లాడుతూ రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ కాలుష్యంతో నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని కోరుతూ మంత్రి బీసీ జనార్థన్ రెడ్డిని రెండోసారి కలిసినట్లు తెలిపారు. ఈ నెల 30న కొలిమిగుండ్ల తహసీల్దార్ కార్యాలయంలో ఫ్యాక్టరీ యాజమాన్యం, రైతులు, ఆర్డీవో, వ్యవసాయ శాఖ, కాలుష్య నియంత్రణ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి శాశ్వత పరిష్కారం చూపుతామని మంత్రి హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. గత నెల 10న రాంకో ఫ్యాక్టరీ ముట్టడికి సీపీఐ, రైతు సంఘం పిలుపునివ్వగా జిల్లా ఎస్పీ, మంత్రి చర్చల ద్వారా సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళనను విరమించుకున్నట్లు తెలిపారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు మాట్లాడుతూ రాంకో సిమెంట్ ఫ్యాక్టరీకి భూములు ఇచ్చిన రైతుల కుటుంబాలకు న్యాయం చేయాలని, రైతుల పిల్లలకు ఉద్యోగాలు కల్పించి స్థానికులకు ఉపాధి అవకాశాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరిగేలా మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్. సుంకయ్య, కె. రాధాకృష్ణ, నంద్యాల జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు సుబ్బారెడ్డి, కార్యదర్శి సోమన్న, సీపీఐ సీనియర్ నాయకులు సంజీవులు, మండల కార్యదర్శి శివయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎర్రిస్వామి, రైతులు పుల్లయ్య, వినయ్, రామ్మోహన్, పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మాన్ని పాటించాలి



**వెల్దుర్తి, మే 15, ప్రభాతవార్త :** హిందూ సోదరులంతా సనాతన ధర్మాన్ని పాటించాలని శివజీవైక్య మఠాధిపతి ఎల్లప్ప స్వామి అన్నారు. చిన్నటేకూరు గ్రామ సమీపంలోని పాండురంగ ఆలయంలో శుక్రవారం భక్తులతో కలిసి ఆయన భగవద్గీత గ్రంథమును విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవద్గీత లేని ఇల్లు, శివాలయం లేని ఊరు హిందువులకు నివాసయోగ్యం కాదన్నారు. సనాతన ధర్మాన్ని అవలంబించే ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో శ్రీమద్ భగవద్గీత గ్రంధాన్ని, మరియు శివ పురాణం ,శ్రీ రామాయణ, భారత, భాగవత పురాణ ఇతిహాసాల గ్రంథాలను ఇళ్లలో పూజిస్తూ వాటిని భక్తిశ్రద్ధలతో పఠిస్తూ తమ పిల్లలకు వారసత్వ ఆస్తిగా ఈ గ్రంథాలను కూడా ఇవ్వాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరికి భగవద్గీత చేర్చడానికి భగవత్ భక్తులందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ అధ్యక్షులు హరి సింహనాయుడు, వైద్యం రామానాయుడు, చెంచయ్య స్వామి, పాల్గొన్నారు.

## రేకుల షెడ్డులోనే.. విద్యాపాఠాలు..!?

**(మొదటి పేజీ తరువాయి ) :** ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు అధిక ఒత్తిడి చదువులు చేయటంతో పలువురు విద్యార్థులు భయాందోళనకు గురి అవుతున్నారు. ఈ ప్రైవేట్ పాఠశాలలను తనిఖీలు చేయటమే విద్యాశాఖ అధికారులు మరిచారని విద్యార్థులు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. పాఠశాలలోనే వ్యాపారం చేస్తున్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని పలు విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. జాతీయ రహదారి పక్కనే చిన్న పిల్లల ప్రవేట్ పాఠశాలలు... ప్రైవేటు పాఠశాలలు యూకేజీ నుంచి ఐదో తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం తెలుగు మీడియం ఇతర భాషల్లో పాఠాలు చెబుతామని చిన్న పిల్లలకు ముందస్తుగానే అడ్మిషన్లు ప్రారంభించారు. పట్టణంలో జాతీయ రహదారి పక్కనే పాఠశాలను ఏర్పాటు చేయటంపై పలువురు విద్యార్థి సంఘం నాయకులు విద్యాశాఖ అధికారులపై ఎలా అనుమతులు ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా రోడ్డు ప్రక్కనే పాఠశాలలను ఏర్పాటు చేసి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రేకుల షెడ్లు నిర్మించి రెండు సంవత్సరాల్లో ఆర్సి భవనాలు నిర్మించుకుంటామని అధికారులతో కుమ్మక్కయ్యారు. చిన్నారుల ప్రాణాలకు ఏమైనా జరిగితే పాఠశాలల యాజమాన్యాలు భరోసా కల్పిస్తారా అంటూ పలు విమర్శలు వెలువడుతున్నాయి. జాతీయ రహదారి పక్కనే పాఠశాల ఏర్పాటు చేయడంలో అధికారులకు వాటా ఎంత అని పలు విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. రేకుల షెడ్డు ల పేరుతో విద్యా పాఠాలను ప్రారంభించి సంవత్సరాలు తరబడిన ఆర్సి బిల్డింగులు నిర్మించుకోలేని పాఠశాలలు మాకెందుకని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలను ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై ఆత్మకూరు మండల విద్యాశాఖ అధికారిని మేరీ మార్గ నైటును ప్రభాత వార్త చరవాణి ద్వారా వివరణ కోరగా... ఆత్మకూరు ప్రైవేటు పాఠశాలలపై విద్యాశాఖ ఆధ్వర్యంలో తనిఖీలు చేపడుతున్నామని ఆత్మకూరు మండల విద్యాశాఖ అధికారిని మేరీ మార్గనైట్ తెలిపారు. మొత్తం 42 పాఠశాలలు ఉన్నట్లు గుర్తించామని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలో విద్యా పేరుతో అధిక ఫీజులు, పాఠ్యపుస్తకాలు స్కూల్ యూనిఫామ్ లు తో పాటు రేకుల షెడ్యూల్లో విద్యను అభ్యసిస్తే అటువంటి వారిపై జిల్లా విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మండల విద్యాశాఖ అధికారిని ప్రభాత వార్తతో చరవాణి ద్వారా ఆమె మాట్లాడారు.

## విరిగిన విద్యుత్ స్థంబాలు



**కొత్తపల్లి, మే 15, ప్రభాతవార్త:** గాలి వాన భీభత్సవంతో విద్యుత్ స్థంబాలు విరిగి నేలకొరిగాయి. మండల పరిధిలోని ఎదురుపాడు గ్రామంలో శుక్రవారం సాయంత్రం వీచిన గాలులకు 11 కెవి విద్యుత్ స్థంబాలు నాలుగు విరిగి నేలమీదపడ్డాయి. గాలివానకు పలు చెట్లు నేలకూలాయి. దీంతో ఎదురుపాడు, జద్దువారిపల్లి, కొక్కెరంచ గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేశారు. అధికారులు సిబ్బంది స్థంబాలపై ఉన్న చెట్లను తీసివేసి మరమ్మత్తులు చేపట్టారు.

## కోతులబావి ఆంజనేయస్వామి దేవాలయ పరిరక్షణకు సహకరించాలి

**: విశ్వహిందూ పరిషత్ విజ్ఞప్తి..**



**ఎమ్మిగనూరు టౌన్, మే 15, ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణం లోని కోతులబావి శ్రీ భక్త ఆంజనేయస్వామి దేవాలయానికి సంబంధించిన వ్యవహారంపై ఇటీవల జరుగుతున్న అనవసర ప్రచారాల నేపథ్యంలో హిందూ బంధువులందరూ సంయమనం పాటించాలని ఎమ్మిగనూరు విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి మురళీకృష్ణ కోరారు. ఈ మేరకు శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేవాలయ సమస్యను విశ్వహిందూ పరిషత్ అధిష్ఠానం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయనాగేశ్వర రెడ్డితో ప్రత్యేకంగా చర్చించామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందిస్తూ దేవాలయానికి సంబంధించిన సమస్యను త్వరలోనే పరిష్కరించి, భక్తుల మనోభావాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. అంతవరకు దేవాలయంలో నిత్య పూజలు, పునస్కారాలు మరియు అన్ని ఆధ్యాత్మిక కార్యక్రమాలు యథావిధిగా కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఎవరూ వ్యక్తిగత ఆవేశాలతో లేదా స్వతంత్ర నిర్ణయాలతో ముందుకు వెళ్లకుండా అధికారిక నిర్ణయాలను గౌరవించాలని కోరారు. కోతులబావి శ్రీ భక్త ఆంజనేయస్వామి దేవాలయం హిందువుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిందని, దేవాలయ పవిత్రతతో పాటు హిందూ సమాజ ఐక్యతను కాపాడడం ప్రతి భక్తుడి బాధ్యత అని విశ్వహిందూ పరిషత్ సహా కార్యదర్శి బి. శ్రీనివాసులు, జిల్లా గోరక్షక్ ప్రముఖ్ శ్రీరాములు యాదవ్ తెలిపారు. భక్తులందరూ శాంతి, సామరస్యాలతో వ్యవహరించి దేవాలయ గౌరవాన్ని నిలబెట్టాలని వారు విజ్ఞప్తి చేశారు.

## నవోదయ ఎంట్రెన్స్‌లో సెలెక్ట్ అయిన విద్యార్థులకు న్యాయం చేయండి

**: నవోదయ కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన..**




**ఎమ్మిగనూరు రూరల్, మే 15, ప్రభాతవార్త :** ఎమ్మిగనూరు మండలంలోని నవోదయ పాఠశాల ఎంట్రన్స్ లో సెలెక్ట్ అయిన విద్యార్థులకు న్యాయం చేయాలని విద్యార్థ్వుల తల్లి దండ్రుల ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మండల పరిధిలోని బనవాసి నవోదయ పాఠశాల ఎంట్రెన్స్ లో సెలెక్ట్ అయిన 27 మంది విద్యార్థులను రిజెక్ట్ చేయడం చాలా దుర్మార్గమని, విద్యార్థి సంఘాలు, నవోదయ కోచింగ్ సెంటర్ల పై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, విద్యార్థులు కలసి స్కూల్ ముందుర మాకు న్యాయం చేయాలంటూ ధర్నా చేపట్టారు. రెండవసారి అప్లై చేశారనే ఒక కారణముతో విద్యార్థులను రిజెక్ట్ చేయడం న్యాయం కాదని దాదాపు 40ఏళ్లుగా జరుగుతున్నది ఈ రోజు కొత్తగా ఏమి జరగటం లేదు, వేలు ఖర్చు పెట్టి చదవించి సీటు వచ్చిన తరువాత విద్యార్థుల జీవితాలుతో ఆడుకోవడం చాలా బాధాకరమని ,దీనికి కారణం అయిన విద్యార్థి సంఘాలు, కోచింగ్ సెంటర్ ల పై చర్యలు తీసుకోని విద్యార్థులకు వెంటనే న్యాయం చేయాలనితల్లిదండ్రులు కోరారు.

## మంత్రాలయం మండలంలో అభివృద్ధి పనుల తనిఖీ

**: ఏడీవో బాలకృష్ణ రెడ్డి..**



**మంత్రాలయం టౌన్, మే 15, ప్రభాతవార్త :** ఆదోని డివిజన్ అభివృద్ధి అధికారి బాలకృష్ణ రెడ్డి శుక్రవారం మంత్రాలయం మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ పరిధిలోని పలు అభివృద్ధి పనులు మరియు సచివాలయాల పనితీరును ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా మంత్రాలయంలోని ఎస్ డబ్ల్యూ పి సి (ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రం)షెడ్డును సందర్శించి, చెత్త సేకరణ మరియు నిర్వహణ తీరును తనిఖీ చేశారు. అనంతరం మంత్రాలయం సచివాలయం-2 మరియు కల్లుదేవకుంట సచివాలయాలను సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని, గ్రీన్ అంబాసిడర్ల జీతాల విడుదలలో జాప్యం ఉండకూడదని ఆదేశించారు. ప్రభుత్వం కల్పించిన 5 ఇంటి పన్ను రాయితీపై ప్రజలకు అవగాహన కల్పించి, పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలన్నారు. జనగణన నమోదు ప్రక్రియ పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు మరియు అవగాహన కార్యక్రమాలపై ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా ప్రజలకు సమాచారం చేరవేయాలని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలలోని అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని, ప్రభుత్వ నిర్దేశిత ప్రమాణాల ప్రకారం విధులు నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శులను, సిబ్బందిని ఏడీవో ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి నూర్జహాన్, పీడీవో ఉపేంద్ర రెడ్డి మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అగన్వాడీలోని 5యేళ్లునిండిన విద్యార్థులను హైస్కూల్‌లో చేర్పించాలి

**: ప్రతి ఉపాధ్యాయుడు నమోదు కార్యక్రమంపై ప్రత్యేక దృష్టిసారించాలి : మండల విద్యాశాఖాధికారి మురళీహాన్‌రెడ్డి**



**పగిడ్యాల, మే 15, ప్రభాతవార్త :** అంగన్వాడీ కేంద్రాలలో ఐదు సంవత్సరాలు నిండిన విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలనీ, అదేవిధంగా ప్రతి ఉపాధ్యాయుడు నమోదు కార్యక్రమంపై ప్రత్యేక దృష్టిసారించి ఒక్క విద్యార్థి కూడా బడి బయట వుండకుండా చూడాలనీ మండల విద్యాశాఖాధికారి -2,యర్రం మురళీమోహన్‌రెడ్డి అన్నారు. పగిడ్యాల మండలం పడమర నెహ్రూనగర్ శుక్రవారం "బడి పిలుస్తోంది" కార్యక్రమంలో భాగంగా ఐదు సంవత్సరాలు నిండిన పిల్లల వివరాలను సేకరించి అడ్మిషన్ చేశారు. ఐదవతరగతి పూర్తైన విద్యార్థులను జడ్పీ పాఠశాలలో చేర్పించారు. ప్రభుత్వ పాఠశాలలో నమోదు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారి మురళీమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వామినాథం, ఉపాధ్యాయులు మల్లికార్జున పద్మ, పార్వతమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు, తల్లిదండ్రులతో సమవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు నిండిన ప్రతి విద్యార్థిని తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన ఉచిత విద్యాతో పాటు టెక్స్ట్ బుక్స్ నోట్‌బుక్స్, యూనిఫార్స్ షూస్,మధ్యాహ్న భోజనం తదితర సదుపాయాలు ప్రభుత్వం అందిస్తున్నారన్నారు. ప్రతి ఉపాధా యయుడు నమోదుపై ప్రతే ్యక దృష్టిసారించి ప్రతి ఒక్క విద్యార్థి కూడా బయటవుండకుండా చూడాలనీ సూచించారు. తూర్పు నెహ్రూనగర్ పాఠశాలలోని ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లలో ఉన్న సౌకర్యాలను ప్రజలకు విస్తృంగా తెలియజేయాలనీ సూచించారు. ప్రతి ఉపాధ్యాయుడు ప్రతి పాఠశాల పరిధిలో డోర్‌టూడోర్ ప్రచారం నిర్వహించాలనీ వందశాతం నమోదు సాధించాలనీ మండల విద్యాశాఖాధికారి మురళీమోహన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యువకులు క్రీడల్లో రాణించాలి



**ఆదోనిలీగల్, మే 15, ప్రభాతవార్త;** యువకులు క్రీడల్లో రాణించాలని టీడీపీ యువ నాయకులు సిదార్థ నాయుడు పిలుపునిచ్చారు. గురు వారం రాత్రి ఫెడ్ లైట్స్ వెలుతురులో ఉచిత కబడ్డీ సమ్మర్ కోచిగ్ క్యాంపును ఆదోని అరుణజ్యోతి నగర్ పంప్‌హౌస్ వద్ద ఫిలిప్స్ కబడ్డీ కోర్టులో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న టీడీపీ యువ నాయకులు సిదార్థనాయుడు ప్రారంభించారు. దాదాపు క్రీడాకారులు 40 మంది ప్రాక్టీసుకు వచ్చారు. వీరికి కేడీఎస్‌ఏ వారి ఆదేశాల మేరకు డీఎస్‌డీఓ భూపతి సహకారంతో క్రీడను చేపట్టారు. ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 7 గంటల వరకు క్యాంపు నిర్వహిస్తు న్నట్లు నిర్వాహకులు తెలిపారు. టీడీపీ యువ నాయకులు సిదార్థనాయుడు మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసాన్నియన్నారు. క్రీడలను యువకులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఫిలిప్స్ కబడ్డీ సీనియర్స్ జూనియర్స్ ప్లేయర్లు, కర్నూలుజిల్లా కబడ్డీ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ ఎస్.అమరప్రకాష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# నేటి నుంచి విధులు బహిష్కరణ

**దేవనకొండ, మే 15, ప్రభాతవార్త;** దేవనకొండ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న వివిధ రకాల కార్మికులకు ఇటీవల గ్రామ పంచాయతీ అధికారులు పంపిన వేతనాల ప్రతిపాదనను మరింతగా తగ్గిస్తూ కార్మికులకు అన్యాయం చేసే పద్ధతుల్లో వేతనాల ప్రతిపాదన ఉన్నందున శనివారం నుంచి విధులు బహిష్కరిస్తున్నట్లు గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఇనాయతుల్లా, రామాంజనేయులు, దేవాలు తెలిపారు. ఈమేరకు శుక్రవారం పంచాయతీ కార్యదర్శి రాముడికి వారు విధులు బహిష్కరిస్తున్నట్లు రాతపూర్వకంగా తెలియజేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి.వీరశేఖర్,సీఐటీయూ మండల కార్యదరి ్శఅశోక్, నరేష్, ప్రశాంత్, షఫీ, బద్రి, రాముడు, నాగేశ్వరరావు, లక్ష్మి, మాధవి, మూకీ రంగస్వామి, అరవింద్, రంగస్వామి పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలు పనులను సద్వినియోగం చేసుకోవాలి



**దేవనకొండ, మే 15, ప్రభాతవార ;** ఉపాధి కూలీలు పనులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ జ్యోతి సూచించారు. జలధార జలహారతిలో భాగంగా శుక్రవారం ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ కార్య స్థలాన్ని ఎంపీడీఓ సందర్శించారు. ఓఎస్‌ఆర్ ప్యాకెట్లు, మెడికల్ కిట్లను ఉంచాలని, ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు కూలీలు పనులు చేయాలన్నారు. కార్యస్థలం నుంచి కనీసం 5 కి.మీ. పైన ఉంటే ఆటో చార్జీలు చెల్లించాలన్నారు. నిబంధనల ప్రకారం క్రమం తప్పకుండా పని చేస్తే గిట్టుబాటు వేతనం అందుతుందన్నారు. కూలీలు పనులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ కృష్ణమూర్తి, సిబ్బంది ఉన్నారు.

# బాలికలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి



**దేవనకొండ, మే 15, ప్రభాతవార్త;** బాలికలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షాహీన సూచించారు. శుక్రవారం మహిళా శిశు సంక్షేమశాఖ వారి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు తెర్నెకల్ గ్రామంలో కిషోరి బాలబాలికల వేసవి సెలవుల శిక్షణ నిర్వహణలో భాగంగా యుక్త వయస్సు బాలికలకు పునరుత్పత్తి, హెచ్‌ఐవీ పైన అవగాహన కార్క్రకమాన్ని సీడీపీఓ మద్దమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ షాహీన మాట్లాడుతూ పునరుత్పత్తి, లైంగికంగా సంక్రమించే వ్యాధులు, ఎహచ్‌ఐవీ నివారణ మార్గాలు తదితర వాటిపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. బాలికలు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు. ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వన్‌స్టాప్ సెంటర్ సీఏఎల్ హసీనాబేగం, కేసు వర్కర్ శివమ్మ, డీసీపీ యూనిట్ నాగేశ్వరరావు, హెల్త్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ వర్కర్లు, టీచర్లు, యుక్త వయస్సు బాలికలు, గ్రామీణ మహిళలు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ సెంటర్‌లో కిషోరీ వికాసం శిక్షణ కార్యక్రమం



**మద్దికెర, మే 15, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మద్దికెరలోని ఎస్సీ కాలనీలో అంగన్‌వాడీ సెంటర్‌లో శుక్రవారం కిషోరీ వికాసం శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ త్రివేణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవికాలంలో కిశోర బాలికలకు చదువుపై, ఆరోగ్యంపై భవిష్యత్‌లో చేయాల్సిన ఉద్యోగాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. బాలికలు బాగా చదువుకుని ఉన్నతంగా రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ పద్మావతి పాల్గొన్నారు.

# కామ్రేడ్ నక్కి రామన్న ఘన నివాళి



**బేతంచెర్ల, మే 15, ప్రభాతవార్త:** డోన్ నియోజకవర్గంలో రెండు రాజకీయ వర్గాల మధ్య నలుగుతున్న పేదల పక్షాన నిలబడి అమరుడైన కామ్రేడ్ నక్కి రామన్న సేవలు చిరస్మరణీయమని సిపిఐ మండల కార్యదర్శి భార్గవ్, తాలూక తిరుమలేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్‌కుమార్‌లు అన్నారు. శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయం నందు నక్కి రామన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నక్కి రామన్న చేసిన త్యాగాలు నేటి యువతకు ఎంతో ఆదర్శనీయమన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు, ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

# కోడుమూరు ఆరోగ్య కేంద్రంలో అరుదైన వైద్య సేవలు

**కోడుమూరు,మే 15, ప్రభాతవార్త :** కోడుమూరు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో గుండె వ్యాధికి అరుదైన చికిత్సలకు వైద్య సేవలను అందిస్తున్నామని స్థానిక సిహెచ్‌వో డాక్టర్ నాగరాజు తెలిపారు. అకస్మాతుగా సంభవించే గుండె వ్యాధితో ఆసుపత్రికి వచ్చే రోగులకు తక్షణమే వైద్యం అందించేందుకు ప్రభుత్వం అరుదైన వైద్యం అందించేందుకు వసతిని కల్పించిందన్నారు. ఈ వ్యాధి తో వచ్చే వారికి వెంటనే 40వేల రూపాయల విలువ చేసే టీకాను అందించనున్నామన్నారు. అదే విధంగా ఆరోగ్య కేంద్రంలో గైనిక్,ట్యూబెక్టమీ,సిజిరియేన్ వ్యాధులపై చికిత్సలను అందిస్తున్నా మన్నారు. పాము కాటుకు కూడా అవసరైన వైద్యం అందించేందుకు టీకాలున్నాయన్నారు. ఆరోగ్య కేంద్రంలో 24 గంటల పాటు వైద్యం అందించేందుకు అవసరైన వైద్యులంతా ఉన్నారని, ఈ సేవలను రోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆరోగ్య కేంద్రంలో రేడియో గ్రాఫర్ సౌకర్యం లేదని, అంతే గాక రెండు డాక్టర్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని,మరికొన్ని సదుపాయాలు,సిబ్బంది సమస్యలు కొరవడ్డాయని వీటిని ప్రభుత్వం కల్పించాల్సి ంచాల్సి ఉందని చెప్పారు.

# జంబులమ్మ పూజారి విషయంలో బైడోవర్ కేసునమోదు



**పగిడ్యాల, మే 15, ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం ప్రాతకోట కేసి కెనాల్ వద్దున వెలిసిన జంబులమ్మ పూజారి బాధ్యతలు నిర్వహించే విషయంలో వివాధం తలెత్తడంతో ముచ్చుమర్రి ఎస్ఐ నరేంద్ర గ్రామస్తులను పిలిపించి శుక్రవారం తహశీల్దార్ శివరాముడు ఎదుట హాజరు పరిచారు. గ్రామస్తులు అల్వేన్‌లో తహశీల్దార్ కార్యాలయం వచ్చారు. గ్రామస్తులతో అభిప్రాయాలు సేకరించి ఆలయ పూజారి విదులు నిర్వహించే విషయంలో భవిషత్తులో వివాదం తలెత్తకుండా సామరస్యంగా పరిష్కరిచారు. అయినప్పటికీ పూజారి బాలస్వామి (పడమప్రాతకోట) బాలశివుడు (తూర్పు ప్రాతకోట) వెంకటశివుడు (తూర్పు ప్రాతకోట) గంగన్న (తూర్పుప్రాతకోట) సాంబశివుడు (తూర్పుప్రాతకోట) వారిపైబైడోవర్ కేసునమోదు చేశారు. తహశీల్దార్ శివరాముడు మాట్లాడుతూ జంబులమ్మ పూరివిషయంలో ఏలాంటి సమస్య ఉత్పన్నమైనా రూ.2లక్షల జరిమానాతో శిక్షార్హులవుతారనీ సామరస్యం ఉండాలనీ తహశీల్దార్ శివరాముడు, ఎస్ఐ నరే ంద్ర తెలిపారు. ప్రాతకోట గ్రామరైతులు శ్రీనివాసనాయుడు, పెద్దముని, గజ్జల గుర్రెడ్డి, పెద్ద అంకిరెడ్డి, చిన ్నమునిస్వామి, స్వాములు, రాజశేఖర్ పాల్గొన్నారు.

# మినీ మహానాడును విజయవంతం చేద్దాం



**హొలహర్వి, మే 15, ప్రభాతవార్త;** టీడీపీ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మినీ మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలకేంద్రమైన హొలహర్విలో మినీ మహానాడుపై టీడీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో ఈనెల 18న మినీ మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. మినీ మహానాడు కార్యక్రమాన్ని నియోజకవర్గవ్యాప్తంగా హొలహర్విలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల అభివృద్ధి, సమస్యల పరిష్కారం, రైతు సంక్షేమం, మహిళల అభివృద్దే టీడీపీ లక్ష్యమని ఆమె తెలిపారు. పార్టీ బలోపేతానికి మినీ మహానాడు నిలుస్తుందన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ శ్రీధర్, చింతకుంట సొసైటీ చైర్మన్ ప్రకాష్, టీడీపీ సీనియర్ నాయకుడు రమేష్, టీడీపీ మండల క్లస్టర్ ఇన్‌చార్జి ప్రహ్లాద్‌రెడ్డి, మాజీ మండల కన్వీనర్ సుధాకర్, టీడీపీ నాయకులు శ్రీనివాసులు, క్రిష్ణమనాయుడు, పూజారి మల్లన్న, డీపీ గాదిలింగప్ప, మీసాల పంపాపతి తదితరులు పాల్గొన్నారు.

# జనగన నమోదు చేసుకోవడము అందరి బాద్యత



**కోవెలకుంట్ల, మే 15, ప్రభాతవార్త :** జనాబా లెక్కల్లో ప్రతి ఒక్కరు నమోదు చేసుకోవాల్సిన బాద్యత మీపై ఉందని తహశీలుదారు పవన్ కుమారరెడ్డి అన్నారు. శుక్రవారము కోవెల కుంట్లమండలంలోని కలుగొట్ల, దోరాశి, రేవనూరు. ఉప్పలూరు. భీమునిపాడు, కంపమల్ల గ్రామల్లో తహశీలుదారు పర్య టించారు. ఇంటింటి సర్వే చేపట్టారు. ప్రతి ఒక్కరు నమోదు చేసుకోవాలని అయన కోరారు.

# మహిళలకు విద్య అన్నింటికి అదారమవుతుంది



**కోవెలకుంట్ల, మే 15, ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మహిళలు విద్యనేర్చుకుంటే అదిఅన్నింటికి మూలంగా నిలుస్తుందని డిఆర్ఏ మేనెజరు నాయక్ అన్నారు. శుక్రవారము స్థాని వెలుగు కార్యాలయంలో ఎపియంచంద్రశేఖరు అద్యక్షతన విఓలకు శిక్షణ కార్యక్రమము నిర్వహించారు. ప్రతి ఒక్క మహిళా విద్యావంతురాలు అయితే అమె కుటుంబము అరోగ్య పరంగా , వ్యవసాయదారులైతే వ్యవసాయపరంగా, పశుపోషణ పరంగా వైద్యము, సుస్థిర జీవనోపాదులు, అస్తుల నిల్పుకునే విషయంలో అన్నింటమేటీగా నిలుస్తుందని చెప్పారు. అందుకే ప్రతి మహిళ చదువుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో సిసిలు రవికుమారు, కృష్ణమూర్తింబాగ్యమ్మ, గోపాల్ పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు నేరం - ఎస్ఐ రాంమోహన్‌రెడ్డి




**మహానంది, మే 15, ప్రభాతవార్త:** బాల్య వివాహాలు నేరమని ఎస్ఐ రాంమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ అదేశాల మేరకు మహిళల భద్రత శక్తియాప్‌లపై అవగాహన కల్పించి వాటివల్ల కలిగే ప్రయోజనాలను మహిళలకు వివరించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తత కలిగి ఉండాలన్నారు. అపరిచిత వ్యక్తులకు ఓటీపీలు చెప్పరాదని వేసవికాలంలో పిల్లల భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. బావులు, నీటి కుంటలు, నీటి ప్రవాహాలు ఉన్నచోటకు పిల్లలు వెల్లకుండా చూసుకోవాలని, రోడ్డు ప్రమాదాలు, కొత్తచట్టాలపై అవగాహన కల్పించారు. అత్యవసర సమయాల్లో 112 నంబర్‌ను సంప్రదించాలన్నారు. శక్తి టీమ్ పోలీసులు హెడ్‌కానిస్టేబుల్ ప్రసాద్, వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతిమహిళా శక్తియాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. బాల్య వివాహాలు, నేరాలు 1098, మహిళలపై నేరాలకు ఉమెన్ హెల్ప్ లైన్ నంబర్ 181 సంప్రదించాలన్నారు. ఈకార్యక్రమంలో కానిస్టేబుళ్లు నాగేశేషన్న, వెంకటరమణ, మహిళా పోలీసులు నాగహరిత, షహనాజ్, టీడీపీ నాయకులు ఉల్లి మధు పాల్గొన్నారు.

# వృద్దురాలుపై దాడి చేసి..
# బంగారు గొలుసు ఎత్తుకెళ్ళిన దొంగ..!

**నందికొట్కూరు, మే 15, ప్రభాతవార్త :** పట్టణంలోని సాయిబాబపేటలో గౌరమ్మ అనే వృద్దురాలుపై దాడి చేసి బంగారు గొలుసు ఎత్తికెళ్ళిన సంఘటన చోటుచేసుకుంది. శుక్రవారం తెల్లవారుజామున ఇంట్లో ఒంటరిగా ఉన్న వృద్దురాలు బాత్‌రూమ్‌కు వెళ్ళి వచ్చి గేటుకు తాళం వేయకుండా పడుకోవడంతో గుర్తు తెలియని వ్యక్తి ఇంట్లోకి జొరబడి వృద్దురాలు ముఖంపై బట్టలు కప్పి ఆమె మెడలో ఉన్న రెండున్నర తొలం బంగారు గొలుసును లాకెళ్ళినట్లు ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు భాధితురాలు కుమారుడు తెలిపారు.

# దళితులకు ఆలయ ప్రవేశం కల్పించాలి..

**పత్తికొండ,మే 15,ప్రభాతవార్త:** దళితులకు ఆలయ ప్రవేశం కల్పించాలని దళిత మాల, మాదిగ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ నెల 13వ తేదీన మండల పరిధిలోని జూటూరు గ్రామంలో దళితులను ఆంజనేయస్వామి ఆలయంలోకి వెళ్ళకుండా గ్రామ పెద్దలు దళితులను గుడి దగ్గరకు పిలుచుకొని ఆలయ ప్రవేశానికి వెళ్ళకూడదని అడ్డుకున్నారని, గ్రామ పెద్దమనుషులు నడిబజారులో కుల వివక్షత చూపిస్తూ దళితలను అవమానపరిచారని, ఇలాంటి వారిపై వెంటనే ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు చేయాలని ర్యాలీ నిర్వహించి పత్తికొండ స్టేషన్ నందు దళిత సంఘం జిల్లా నాయకులు పులికొండ, మూలింటి చంద్రశేఖర్ పోలీసులను కోరారు. స్వాతంత్రం వచ్చి 78 ఏళ్ళు అయిన ఇంకా కుల వివక్షత చూపడం దారుణమన్నారు. కులవివక్షత చూపిన వారిపై వెంటనే కేసు నమోదు చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు చేపడుతామని వారు హెచ్చరించారు.

# జనతా వారధి ప్రజాసమస్యల పరిష్కారినికి వారది



**నంద్యాల, మే 15, ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్ర పార్టీ అదేశాల మేరకు చేపట్టుతున్న జనతావారది ప్రజా సమస్యల పరిష్కార వారది నంద్యాల జిల్లా బిజేపి అధ్యక్షులు అబిరుచి మధు అన్నారు. రాష్ట్ర సూచనల మేరకు శుక్రరవరాము జనతావారది కార్యక్రమము పార్టీ కార్యాలయంల నిర్వహించారు. ఈసందర్భముగా ప్రజల నుండి వచ్చిన వినతులను విని వారి ప్రతినిదిగా సమస్యను జిల్లా స్థాయి అదికారులు తెలిపి పరిష్కార మార్గము చూపుతున్నామని అమయన చెప్పారు. ముఖ్యంగా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిస్కారానికి వారదిగా నిలవాలనే ఉద్దేశ్యము ఈకార్యక్రమము చేపట్టామన్నారు. ఈకార్యక్రమానిక విశేష స్పంద లబించింది. బాదితుల నుండి చాలా వినతులు అందాయి. శ్రీశైలం ట్రస్టు బోర్డు చైర్మన్ మేడ మురళీహాజరు కావడము చాలా సంతోషించదగ్గ విషమని చెప్పారు.

# బడిబాట బంగారు బాట బ్రహ్మానంద చారి



**బనగానపల్లె, మే 15, ప్రభాతవార్త :** మండలం లోని పలుకూరు గ్రామంలో శ్రీ జే కే ఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీ జె ఎస్ ఎస్ బ్రహ్మానంద చారి బడిబాట బంగారు బాటని ఇంటింటి ప్రచారం చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా బ్రహ్మానంద చారి మాట్లాడుతూ బడిబాట బంగారు బాటని ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తే కలిగే లాభాలు ప్రభుత్వ పాఠశాలను ప్రోత్సహించాలని బాల కార్మిక వ్యవస్థ వల్ల కలుగు నష్టాలు వివరించారు విద్య నేర్పిస్తే ఆస్తులు ఇచ్చిన దానికంటే ఎక్కువ అని బ్రహ్మానంద చారి వరించారు అనంతరం కరపత్రాలు పంపిణీ చేసి ఇంటింటి ప్రచారం చేపట్టారు ఈ కార్యక్రమంలో పెద్ద పుల్లయ్య సాకలి రాజు భాష అనేకమంది మహిళలు పాల్గొన్నారు.

# పెంచిన ఇంధన ధరలను ఉపసంహరించాలి

**- నేడు జిల్లా వ్యాప్తంగా నిరసనలు**




**కర్నూలు మున్సిపల్, మే 15, ప్రభాతవార్త:** కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, వాణిజ్య గ్యాస్, సిఎన్‌జి గ్యాస్ ధరలను తక్షణమే ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేస్తు జిల్లావ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య పిలుపునిచ్చారు. సిఆర్ భవన్‌లో జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్ మునెప్ప, ఎన్ లెనిన్‌లతో కలిసి ఆయన మాట్లాడుతూ ఐదు రాష్ట్రాల అసెంబ్లి ఎన్నికలు ముగిసిన వెంటనే నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ ప్రజలకు పెట్రోధరల భారం కానుకగా ఇచ్చిందని ప్రతిసారి ఎన్నికల ముందు ఒక మాట ఎన్నికలు ముగియగానే మరోమాట మోడీ ప్రభుత్వానికి పరిపాటిగా మారిందన్నారు. పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వ్యతిరేకిస్తు 16న సిపిఐ జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణ, మండల కేంద్రాల్లో నిరసనలు చేపట్టాలన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ పెరుగుదల రవాణా రంగంపై పడి జనజీవనం అస్తవ్యస్తమయ్యే ప్రమాదముందని ప్రయాణ ఖర్చులు మరింతభారమవుతాయని, నిత్యావసర వస్తువుల ధరలతో సహా పలువస్తువుల ధరలు అకాశనంటే ప్రమాదం ఉందన్నారు. పె ట్రో ఉత్పత్తులపై పన్నులు, సుంకాలు తగ్గించుకోవడం వంటి ప్రత్యామ్నాయ మార్గలను వదలిపెట్టి ప్రజలపై భారం మోపడమే లక్ష్యంగా మోడీ పాలన సాగించడం విచారకరమన్నారు. ఈనిరసన కార్యక్రమాల్లో అన్నివర్గాల ప్రజానీకం పాల్గొని కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం తీసుకుంటున్న అనాలోచిత విధానాలను, చర్యలను నిరసించాలని పేర్కొన్నారు.

# ఇంధన ధరలను తగ్గించాలని సీపీఎం ధర్నా



**ఆదోనిలీగల్, మే 15, ప్రభావతార్త;** కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదరి ్శ లక్ష్మన్న డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆదోని పట్టణంలోని శ్రీనివాసభవన్ కూడలి వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో జరిగిన ఎన్నికల వరకు ప్రజలను మభ్య పెట్టేందుకు నాన్చుడు ధోరణి అవలంబిస్తూ రాత్రికి రాత్రి పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి ప్రజలపై అదనపు భారం మోపడం సరైంది కాదన్నారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కూడా ఈ అంశంపై స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు గోపాల్, తిప్పన్న, నాయకులు అజీమ్‌ఖాన్, నాగేంద్ర, ఆటో కార్మికులు తదితరుల ఉపాల్గొన్నారు.


కెనరా బ్యాంక్ Canara Bank
భారత ప్రభుత్వ రంగ సంస్థ A Government of India Undertaking

**కర్నూలు చెన్నమ్మ సర్కిల్ బ్రాంచ్**
కర్నూలు, ఆంధ్రప్రదేశ్-518002, ఫోన్ నెం. 99499 15723, 94409 05481, ఇ-మెయిల్ ఐడి: cb13397@canarabank.com

**స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతికంగా స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 04-06-2026 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారులకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

**ఇ-వేలం తేది & సమయం: తేది. 04-06-2026, ఉ॥ 10.30 గం.లకు**
రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది: 03-06-2026, సా॥ 4.00 గం.ల లోపుగా పొందుపరిచి జమచేయాలి.

1. **ఋణగ్రహీత(లు):** M/s కాస్మిక్ ఫార్మాస్యూటికల్స్, ప్రొప్రయిటర్: డి. నిఖిత భర్త: విజయ చంద్ర.
**బకాయి మొత్తం:** రూ. 1,03,45,055.32/- తేది 13-05-2026 నాటికి + తదుపరి వడ్డీ, ఖర్చులు & ఛార్జీలు.
**ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు**
ఆంధ్రప్రదేశ్, కర్నూలు జిల్లా, కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా, కల్లూరు మండలం మరియు సబ్ రిజిస్ట్రేషన్, చెట్లమల్లాపురం గ్రామం, సర్వే నెం. 207/1, 207/3, రెసిడెన్షియల్ ప్లాట్ అప్రూవ్డ్ ఎల్.డిన్ నెం. 1/69, సాయి సన్నిధి రిసార్ట్స్, ప్లాట్ నెం.8 (ఉత్తర భాగం) లోని 625 చ॥గ॥. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 06 లో స్థలము, పడమర: 30 అ॥ వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 7 లోని స్థలము, దక్షిణం: ఇదే ప్లాట్‌లో మిగిలిన సగం స్థలము. కొలతలు: తూర్పు–పడమర: 150 అ॥ లేదా 45.72 మీ॥, ఉత్తరం–దక్షిణం: 37.5 అ॥ లేదా 11.43 మీ॥, మొత్తం విస్తీర్ణం 625 చ॥గ॥.
**రిజర్వు ధర: రూ. 14,00,000/-** **ధరావత్తు సొమ్ము: రూ. 1,40,000/-**

2. **ఋణగ్రహీత(లు):** M/s ఈడెన్ ఫార్మాస్యూటికల్స్, ప్రొప్రయిటర్: శ్రీమతి రెడ్డిపోగు ఇందిరా ప్రియదర్శిని, భర్త: రెడ్డిపోగు విజయానందం.
**బకాయి మొత్తం:** రూ. 1,02,91,028.69/- తేది 15-05-2026 నాటికి + తదుపరి వడ్డీ, ఖర్చులు & ఛార్జీలు.
**ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు**
ఆంధ్రప్రదేశ్, కర్నూలు జిల్లా, కల్లూరు మండలం, చెట్లమల్లాపురం గ్రామం, సర్వే నెం. 208/3, అప్రూవ్డ్ ఎల్.డిన్ నెం. 1/69, సాయి సన్నిధి రిసార్ట్స్, ప్లాట్ నెం.7 (ఉత్తర భాగం) లోని 625 చ॥గ॥లు. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 06 లోని స్థలము, పడమర: 30 అ॥ వెడల్పు రోడ్డు, ఉత్తరం: 30 అ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం: ఇదే ప్లాట్ (ప్లాట్ నెం.7) లోని మిగిలిన సగం స్థలము. కొలతలు: తూర్పు–పడమర: 150 అ॥ లేదా 45.72 మీ॥, ఉత్తరం–దక్షిణం: 37.5 అ॥ లేదా 11.43 మీ॥, మొత్తం విస్తీర్ణం 625 చ॥గ॥.
**రిజర్వు ధర: రూ. 14,00,000/-** **ధరావత్తు సొమ్ము: రూ. 1,40,000/-**

3. **ఋణగ్రహీత(లు):** M/s ఓజోన్ ఫార్మాస్యూటికల్స్, ప్రొప్రయిటర్: మేకల మేరీ నిర్మల, భర్త: ప్రభుదాస్.
**బకాయి మొత్తం:** రూ. 1,02,07,898.93/- తేది 15-05-2026 నాటికి + తదుపరి వడ్డీ, ఖర్చులు & ఛార్జీలు.
**ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు**
ఆంధ్రప్రదేశ్, కర్నూలు జిల్లా, కల్లూరు, చెట్లమల్లాపురం గ్రామం, సర్వే నెం. 208/3, అప్రూవ్డ్ ఎల్.డిన్ నెం. 1/69, సాయి సన్నిధి రిసార్ట్స్, ప్లాట్ నెం.7 (దక్షిణ భాగం) లోని మొత్తం 625 చ॥గ॥. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 06లో స్థలము, పడమర: 30 అ॥ వెడల్పు రోడ్డు, ఉత్తరం: ఇదే ప్లాట్‌లో మిగిలిన సగం స్థలము, దక్షిణం: ప్లాట్ నెం. 8 లోని స్థలము. కొలతలు: తూర్పు– పడమర: 150 అ॥ లేదా 45.72 మీ॥, ఉత్తరం–దక్షిణం: 37.5 అ॥ లేదా 11.43 మీ॥, మొత్తం విస్తీర్ణం 625 చ॥గ॥.
**రిజర్వు ధర: రూ. 14,00,000/-** **ధరావత్తు సొమ్ము: రూ. 1,40,000/-**

4. **ఋణగ్రహీత(లు):** M/s సన్ రైజ్ ఫార్మాస్యూటికల్స్, ప్రొప్రయిటర్: శ్రీమతి. ఎస్.జె. అనురాధ భర్త: ఎస్.వి. జీవన్ జెస్సీ.
**బకాయి మొత్తం:** రూ. 1,03,22,692.81/- తేది 15-05-2026 నాటికి + తదుపరి వడ్డీ, ఖర్చులు & ఛార్జీలు.
**ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు**
ఆంధ్రప్రదేశ్, కర్నూలు జిల్లా, కల్లూరు, చెట్లమల్లాపురం గ్రామం, సర్వే నెం. 207/1, 207/3, అప్రూవ్డ్ ఎల్.డిన్ నెం. 1/69, మొత్తం 625 చ॥గ॥లలో సాయి సన్నిధి రిసార్ట్స్‌లో ప్లాట్ నెం.8 (దక్షిణం భాగం). హద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 06 లో స్థలము, పడమర: 30 అ॥ వెడల్పు రోడ్డు, ఉత్తరం: ఇదే ప్లాట్‌లో మిగతా సగం స్థలము, దక్షిణం: ప్లాట్ నెం.9 లోని స్థలము. కొలతలు: తూర్పు – పడమర: 150 అ॥ లేదా 45.72 మీ॥, ఉత్తరం–దక్షిణం: 37.5 అ॥ లేదా 11.43 మీ॥, మొత్తం 625 చ॥గ॥.
**రిజర్వు ధర: రూ. 14,00,000/-** **ధరావత్తు సొమ్ము: రూ. 1,40,000/-**

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచ్ మేనేజర్ గారిని లేదా కెనరా బ్యాంక్, కర్నూలు ప్రాంతీయ కార్యాలయం, అధీకృత అధికారి గారిని బ్యాంకు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 08518-289298, 9949915723.
ఇ-వేలం విధానం, నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (baanknet), వెబ్‌పోర్టల్ https://baanknet.com/ హెల్ప్‌డెస్క్: 8291220220. ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది: 15-05-2026, ప్రదేశం: ప్రాంతీయ కార్యాలయం, కర్నూలు — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

04 page 16_04 page 16.qxd 16-05-2026 AM 12:03 Page 1



# ప్రభుత్వ పాఠశాలల్లో.. అడ్మిషన్లు పెంచండి కలెక్టర్ డా.సిరి

**: అంగన్‌వాడీలలో చేరికలకు డోర్‌టుడోర్ అవగాహన కార్యక్రమాలు**
**: 5 నుంచి 6వ తరగతికి మార్పిడిలో భారీ గ్యాప్‌పై కలెక్టర్ ఆందోళన**




**కర్నూలు, మే 15, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అడ్మిషన్ల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి మండల విద్యాశాఖ అధికారులు, హెడ్ మాస్టర్లను ఆదేశించారు. శుక్రవారం విద్యార్థుల నమోదు అంశంపై మండల విద్యాశాఖ అధికారులు, హెడ్ మాస్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్, నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థుల నమోదును పెంచేందుకు స్పష్టమైన లక్ష్యాలను నిర్ణయించామని, వాటిని పూర్తి చేయడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా అంగన్‌వాడీ కేంద్రాల నుంచి 1వ తరగతికి, అలాగే 5వ తరగతి నుంచి 6వ తరగతికి విద్యార్థుల మార్పిడి ఆశించిన స్థాయిలో లేదని తెలిపారు. ఈ రెండు కీలక దశల్లో చేరికల పెంపు కోసం ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాల నుంచి 1వ తరగతిలో చేరికలు పెంచేందుకు ఉపాధ్యాయులు స్వయంగా ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన మౌలిక వసతులు, నాణ్యమైన బోధన, సమర్థవంతమైన ఉపాధ్యాయ బృందం ఉన్నాయని ప్రజలకు వివరించి, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రోత్సహించాలని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల బోధన ప్రమాణాలను ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలే అంగీకరిస్తున్నాయని, ఇదే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. తరగతుల వారీగా పరిశీలిస్తే, 5వ తరగతి నుంచి 6వ తరగతికి మార్పిడిలో అత్యధిక లోటు కనిపిస్తోందన్నారు. ప్రస్తుతం ఈ విభాగంలో కేవలం 56 శాతం మాత్రమే సాధించామని, 17,595 మంది మాత్రమే 6వ తరగతికి వెళ్లగా ఇంకా 13,510 మంది విద్యార్థులు మార్పిడికి మిగిలిపోయారని తెలిపారు. ప్రతి పాఠశాల, ప్రతి ఉపాధ్యాయుడు, ప్రతి విద్యాశాఖ అధికారి లక్ష్యసాధనలో చురుకుగా పాల్గొని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలను గణనీయంగా పెంచాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కాన్ఫరెన్స్‌లో డీఈఓ సుధాకర్, డిప్యూటీ డీఈఓలు, మండల విద్యాశాఖ అధికారులు, హెడ్ మాస్టర్లు పాల్గొన్నారు.

# సాధుకొట్టం, పాతపాడు గ్రామాల్లో అభివృద్ధి పనుల పరిశీలన

**: టీడీపీ సీనియర్ నాయకుడు సంగు శ్రీనివాసరెడ్డి మృతికి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి నివాళి**



**బనగానపల్లె, మే 15 ప్రభాతవార్త:** బనగానపల్లె మండలం సాధుకొట్టం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు సంగు శ్రీనివాసరెడ్డి అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి గురువారం వారి స్వగృహానికి చేరుకుని భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాసరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన చేసిన పార్టీ సేవలను మంత్రి స్మరించుకున్నారు. తర్వాత సాధుకొట్టం గ్రామంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి పరిశీలించారు. గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్ల పనులను పరిశీలించి, నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం బనగానపల్లె మండలంలోని యాగంటి ఆలయానికి సమీపంలోని పాతపాడు గ్రామంలో నిర్మిస్తున్న నూతన ముఖద్వారం పనులను మంత్రి పరిశీలించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. బనగానపల్లె ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను మంత్రి పరిశీలించారు. ప్లాంట్‌లో నీటిని శుద్ధి చేసే యంత్రాల పనితీరు, నిర్వహణ విధానం, మంచినీటి నాణ్యతపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందేలా ప్లాంట్‌ను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సమస్యలను వెంటనే పరిష్కారించాలి -ఎమ్మెల్యే




**నందికొట్కూరు, మే 15,ప్రభాతవార్త:** వివిధ సమస్యల పరిష్కారానికై ప్రజల నుండి అర్జీలను పరిశీలించి తమ పరిధిలో వెంటనే పరిష్కారించాలని నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. శుక్రవారం అల్లూరు గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించి ఎమ్మెల్యే అర్జీలను స్వీకరించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు ప్రజల నుండి వచ్చిన వినతులను పరిశీలించి త్వరితగతిన మీ పరిధిలో పరిష్కారించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సుబ్రమణ్యంశర్మ, డిప్యూటి ఎంపిడివో ఆర్.నాయక్, సచివాలయ సిబ్బంది, వివిధ శాఖ అదికారులు పాల్గొన్నారు.

**సిఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే :**
మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన రూ.25,126 చెక్కును లబ్దిదారుడు బట్టు శ్రీకాంత్ కు ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, స్తానిక నాయకులు పాల్గొన్నారు.

# పాణ్యం నియోజకవర్గంలో తొలి విడత ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**: 300కు పైగా అర్జీలు స్వీకరణ..**
**: స్థానికంగానే వేగవంత పరిష్కారానికి ఆదేశాలు**



**కర్నూలు, మే 15, ప్రభాతవార్త :** ప్రజల సమస్యల సత్వర పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం నియోజకవర్గ స్థాయిలో పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) నిర్వహిస్తూ ప్రజలకు మరింత చేరువలో పరిపాలన అందిస్తున్నామని తెలిపారు. శుక్రవారం పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ. సిరి, ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతిపత్రాలు స్వీకరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా విని, సంబంధిత శాఖల అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నిర్వహించిన కలెక్టర్ కాన్ఫరెన్స్‌లో ఇచ్చిన ఆదేశాల ప్రకారం జిల్లాలో ప్రతి నియోజకవర్గంలోని ప్రతి మండలంలో పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేకుండా ప్రజల సమస్యలను మండల, నియోజకవర్గ స్థాయిలోనే పరిష్కరించే విధంగా ఈ వ్యవస్థను తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరవుతున్నారని, ఇది ప్రజలకు జిల్లా పరిపాలనపై ఉన్న విశ్వాసానికి నిదర్శనమన్నారు. అయితే మండల స్థాయిలోనే పరిష్కరించాల్సిన అనేక సమస్యలు జిల్లా కేంద్రానికి వస్తున్న నేపథ్యంలో ప్రజలకు మరింత సౌలభ్యం కల్పించేందుకు నియోజకవర్గ స్థాయి పీజీఆర్ఎస్ ప్రారంభించినట్లు వివరించారు. అధికారులు సమస్యలను స్థానికంగానే వేగంగా పరిష్కరించాలని, ఒకవేళ పరిష్కారం సాధ్యం కాకపోతే కారణాలను స్పష్టంగా ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు. పారదర్శకతతో వ్యవహరిస్తే ప్రజలు పదేపదే కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదని, మధ్యవర్తుల చేత మోసపోయే అవకాశాలు కూడా తగ్గుతాయని పేర్కొన్నారు. రోడ్లు, వంతెనలు, భారీ వ్యయంతో కూడిన అభివృద్ధి పనులు వంటి అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బడ్జెట్ మంజూరుతో అమలు చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఫిర్యాదుకు పరిష్కారం చూపడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టితో నియోజకవర్గ స్థాయిలో పీజీఆర్ఎస్ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజా సమస్యలను నేరుగా స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. "ఎన్ని సమస్యలు వచ్చాయి?" అన్నదానికంటే "ఎన్ని సమస్యలు పూర్తిగా పరిష్కారం అయ్యాయి?" అన్నదానిపైనే ప్రభుత్వం సమీక్ష చేస్తోందని తెలిపారు. పాణ్యం నియోజకవర్గంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 300కు పైగా అర్జీలు అందాయని, కాలనీలు, డ్రైనేజీ, తాగునీరు, రహదారులు, పెన్షన్లు, రెవెన్యూ, ఆన్‌లైన్ నమోదు సమస్యలు ప్రధానంగా ప్రజలు ప్రస్తావించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వచ్చే శుక్రవారం కూడా ఇదే విధంగా కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, కర్నూలు ఆర్డీవో (ఇంచార్జి) అనురాధ, కర్నూలు మున్సిపల్ కమిషనర్ చల్ల ఓబులేసు, జెడ్పీ సీఈఓ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్లో పర్యావరణ ప్రచార పోస్టర్ ను ప్రారంభించిన ఎంపీ




**కర్నూలు మే 15 ప్రభాతవార్త ప్రతినిధి :** పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రైల్వే శాఖ ఆధ్వర్యంలో మూడు వారాల పాటు నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమం ప్రచార పోస్టర్ తో పాటు, సోషల్ మీడియాలో ప్రయాణికుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి, వాతావరణ మార్పుల థీమ్‌తో ఏర్పాటు చేసిన ప్రత్యేక సెల్ఫీ బూత్ ను ఆయన ప్రారంభిం చారు.అనంతరం ప్లాస్టిక్ వ్యర్థలను తగ్గించడానికి రైల్వే ఉద్యోగులు, ప్రయాణికులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండాలన్నారు.ప్రతి ఒక్కరూ ఒక్కో మొక్కను నాటి సంరంక్షిస్తే, భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించిన వారమవుతామని ఎంపీ తెలిపారు.అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాసరావు, స్టేషన్ మాస్టర్ శ్రీధర్, నగర ఆరోగ్య మరియు మలేరియా ఇన్స్పెక్టర్, మరియు రైల్వే ఉద్యోగులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర్లు కుటుంబానికి ప్రమాద భీమా అందజేసిన ఎంపీ బైరెడ్డి శబరి




**పాములపాడు, మే 15, ప్రభాతవార్తః** పాములపాడు గ్రామానికి చెందిన గొల్ల వెంకటేశ్వర్లు నంద్యాల జిల్లాలోని జిందాల్ ఫ్యాక్టరీలో లారీ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న క్రమంలో రోడ్డు ప్రమాదానికి గురై మరణించారు. ఆయన మృతితో కుటుంబ యజమాని లేకపోవడంతో కుటుంబం ఇబ్బందులకు గురవుతున్న సందర్భంలో టెలికాం అడ్వయిజరీ కమిటీ సభ్యులు కురువ రమేష్ సహకారంతో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని ఎంపీ బైరెడ్డి శబరి దృష్టికి తీసుకెళ్లి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. స్పందించిన ఎంపీ బైరెడ్డి శబరి వెంకటేశ్వర్లు కుటుంబానికి భీమా రూ.5 లక్షలు అందేవిధంగా చర్యలు తీసుకొని శుక్రవారం వెంకటేశ్వర్లు భార్య కళ్యాణికి చెక్కును అందజేశారు. ఈసందర్భంగా ఎంపీ బైరెడ్డి శబరికి కళ్యాణి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా ఎంపీ బైరెడ్డి శబరి మాటా్లడుతూ టీడీపీ సభ్యత్వం ఉన్న ప్రతికుటుంబానికి ప్రమాద భీమా అసరగా ఉంటుందన్నారు. కళ్యాణికి వితంతు పెన్షన్ అందేవిధంగా చర్యలు తీసుకొని కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

# నూతన సహాకార బ్యాంక్ భవనాన్ని ప్రారంభించిన.. ఎమ్మెల్యే



**పత్తికొండ,మే 15,ప్రభాతవార్త:** పట్టణంలో రూ.27.50 లక్షలతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక సహాకార బ్యాంక్ ను పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ ప్రారంభించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతు రైతులకు సేవలు అంధించేందుకు ఈ బ్యాంక్ ఎంతో ఉపయోగపడుతుందని దీనిని అన్ని విధాల అబివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాకార సొసైటి చైర్మన్‌చందోలి రంగప్ప, వైస్ చైర్మన్ ఎరుకల చెరువు సురేంద్ర, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# చట్ట విరుద్ధమైన పనులు వీడితేనే.. సమాజంలో గౌరవం

**– నీలిషికారి కాలనీలో అధికారుల కీలక సదస్సు**



**నందికొట్కూరు,మే 15,ప్రభాతవార్త:** చట్ట విరుద్ధమైన పనులు వీడితేనే సమాజంలో గౌరవం ఉంటుందని, నాటుసారా తయారీ మానండి సమాజంలో గౌరవప్రదమైన నాగరిక జీవనాన్ని సాగించాలని అధికారులు తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా, ఎక్సైజ్ శాఖ అధికారి రవికుమార్ ఆదేశాల మేరకు పట్టణంలోని నీలిషికారి కాలనీ ప్రజలతో తహాసిల్దార్ బి.శ్రీనువాసులు, ఎక్సైజ్‌శాఖ సి.ఐ.రామాంజనేయులు ఆధ్వర్యంలో ముఖాముఖి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు సమాజంలో వస్తున్న మార్పులను, చదువు ప్రాముఖ్యతను కాలనీవాసులకు వివరించారు. విద్యతోనే ఉన్నత గౌరవం..మీ పిల్లలను చదివించండి, కాలనీలో మార్పు రావాలంటే పిల్లల చదువు ఒక్కటే మార్గమని అధికారులు స్పష్టం చేశారు. ఉన్నత స్థాయిలో మీ పిల్లలను చూడాలను కుంటే వారని స్కూళ్ళకు పంపించి చదివించాలని ప్రభుత్వం పూర్లిగా మీకు అండగా ఉంటుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలోని ఇల్లులేని వారికి ఇళ్ళు సౌకర్యం, రేషన్ కార్డు, అర్హతను బట్టి పించన్లు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని అధికారులు భరోసా ఇచ్చారు. నాటుసారా తయారి బదులు గౌరవంగా జీవించేందుకు హోటళ్ళు, ఇతర చిన్న చిన్న వ్యాపారాలు చేసుకోవడానికి స్వయం సహాయక సంఘాల ద్వారా ఋణ సౌకర్యాలు కల్పిస్తారని, కావున నీలిషికారీ కాలనీ ప్రజలు నాటుసారా తయారికి స్వస్థిపలకండి, పిల్లలను చదివించండి, ఉపాధి సౌకర్యం పొందండి అని అధికారులు వారికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏపివో శ్రీనివాసులు, స్కిల్ డెవలెప్మెంట అధికారి వెంకటరమణ, మెప్మా అదికారి ప్రమీల, హార్టికల్చర్ శాఖ అధికారి తేజస్విని, ఎంఈఓ రామిరెడ్డి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఆశీర్వాదమ్మ, ఎక్సైశాఖ ఎస్సైలు జఫరుల్లా, బాష్యం శ్రీనువాసులు, టి.పి.ఓ.రంగస్వామి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా... ఎంపీ బస్తిపాటి నాగరాజు



**కర్నూలు మే 15 ప్రభాతవార్త ప్రతినిధి** కర్నూలు జిల్లా గూడూరు మండలం కె.నాగలాపురంలోని సుంకుల పరమేశ్వరి ఆలయ నూతన ధర్మకర్తల మండలి సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమంలో కోడుమూరు ఎం.ఎల్.ఏ బొగ్గుల దస్తగిరితో కలిసి కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం సుంకుల పరమేశ్వరి ఆలయ అభివృద్ధిని పూర్తిగా విస్మరించడంతో పాటు ఆలయంలో అవినీతి, అరాచకాలకు పాల్పడిందని మండ పడ్డారు. తన ఎంపీ నిధులతో ఆలయాన్ని మరింత అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తానన్న ఆయన.. నూతన ధర్మకర్తల మండలి సభ్యులు అమ్మవారి దర్శనాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతకు ముందు సుంకుల పరమేశ్వరి అమ్మవారిని ఎం.ఎల్.ఏ తో కలిసి ఎంపీ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు..

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ది లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం

**– రోడ్లు భవనాలశాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి**



**వెలుగోడు,మే 15,ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల అభివృద్దే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మౌలిక వసతుల కల్పనకు పెద్దపీత వేస్తోందని రాష్ట్ర రోడ్లు భవనాలు,పెట్టుబడులు మరియు మౌలిక వసతుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం శ్రీశైలం నియోజకవర్గ పరిధిలోని వేల్పనూరు నుండి రేగడగూడూరు గ్రామం వరకు(వెలుగోడు నుండి గార్గేయపురం రోడ్డు) 2.5 కిలో మీటర్ల బీటీ రోడ్డును రూ.4.5 కోట్లతో ఎం.డి.ఆర్.ప్లాన్ నిధులతో చేపట్టనున్న రెండు వరసల రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్‌రెడ్డితో కలిసి భూమి పూజ చేశారు. ఈ సంధర్భంగా మంత్రి మాట్లాడుతు రూ.4.5 కోట్లు ఎం.డి.ఆర్.ప్లాన్ నిధులతో మంజూరు అయిన ఈ రెండు వరసల రోడ్డు పూర్తి అయితే వేల్పనూరు, రేగడగూడూరుతో పాటు చుట్టుప్రక్కలగ్రామాల ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతుందన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పనులు పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతు మా నియోజకవర్గ అభివృద్ధికి సహాకరిస్తున్న మంత్రికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.అండ్.బి. ఎస్ఈమహేశ్వర్‌రెడ్డి, ఈఈ శ్రీధర్‌రెడ్డి, డీఈఈ సురేష్‌బాబు, ఏఈ మనోధర్, ఎంపిడివో మధుసూధన్‌రెడ్డి, ఏపీ నాగజ్యోతి, ఏవో స్వాతి, టిడిపి నాయకులు అన్నారపు శేషిరెడ్డి, వంగాల కృష్ణారెడ్డి, అంబాల రామసుబ్బారెడ్డి, ఎల్లాల కృష్ణుడు, అబ్దుల్ కలాం, ఖలీల్‌ఖాన్, మోమిన్ రసూల్, డాక్టర్.జాకీర్ హుస్సేన్, భూపాల్ చౌదరి, చంద్ర, మండల టిడిపి నాయకులు కార్యకర్తలు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మంత్రికి టిడిపి నాయకులు ఘనస్వాగతం పలికారు.

# గౌరవ డాక్టరేట్ అందుకున్న డా. సల్కాపురం ప్రసాద్



**కర్నూలు విద్య మే 15 ప్రభాతవార్త:** కర్నూలు నగరానికి చెందిన డా. సల్కాపురం ప్రసాద్ రాయలసీమ విశ్వవిద్యాలయం నుంచి మేనేజ్‌మెంట్ విభాగంలో గౌరవ డాక్టరేట్‌ను అందుకున్నారు. ఏ. క్యాంపు వాసి అయిన ఆయన సెయింట్ మేరీస్ హైస్కూల్‌లో ప్రాథమిక విద్య పూర్తి చేసి, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో ఎం.బీ.ఏ, బీ.ఈడీ, ఎం.ఫిల్., పట్టాలు సాధించారు. "నగర పరిధిలోని ఎంపిక చేసిన భీమా సంస్థలలో ఏజెంట్ల పనితీరు, మూల్యాంకనం మరియు వారి సేవల ప్రభావంపై సమగ్ర అధ్యయనం" అనే అంశంపై ఆయన పరిశోధన నిర్వహించి ప్రశంసలు అందుకున్నారు. నిర్ణీత కాలవ్యవధిలో పరిశోధన పూర్తి చేసి విశ్వవిద్యాలయ వర్గాల అభినందనలు పొందారు. ఈ సందర్భంగా పరిశోధనా మార్గదర్శకులు ప్రొఫెసర్ కె. వేణుగోపాల్ రావు, రిజిస్ట్రార్ తదితరులు డా. ప్రసాద్‌ను అభినందించారు. సమాజానికి ఉపయోగపడే దిశగా పరిశోధన చేపట్టడం ఆయన ప్రత్యేకత అని కొనియాడారు. ప్రస్తుతం ఢిల్లీలోని ఆక్సిస్ మాక్స్ లైఫ్ సంస్థలో చీఫ్ మేనేజర్‌గా పనిచేస్తున్న డా. ప్రసాద్, భవిష్యత్తులో కర్నూలు జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానన్నారు పి పి పి విధానం ద్వారా విద్య, ఉపాధి, పరిశ్రమలు, పర్యావరణ పరిరక్షణ రంగాల్లో సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. "ప్రాథమిక విద్యే పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది. ఈ గౌరవ డాక్టరేట్ నాకు మరింత బాధ్యతను కల్పించింది" అని డా. ప్రసాద్ పేర్కొన్నారు.

# నిర్మాణంలో ఉన్న గోడ కూలి.. కార్మికుడు మృతి



**మంత్రాలయం, మే 15, ప్రభాతవార్త;** నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలో నిర్మాణంలో ఉన్న భవనం గోడకూలి ఓ కార్మికుడు మృతిచెందాడు. మంత్రాలయం ఎస్ఐ మల్లికార్జున తెలిపిన వివరాల మేరకు... మండలంలోని వి.తిమ్మాపురం గ్రామానికి చెందిన బోయ పరశురాముడు కుమారుడు బోయ ఉలిగప్ప(20) అనే యువకుడు అందే హనుమంతు నిర్మిస్తున్న నూతన ఇంటి నిర్మాణంలో కార్మికుడిగా పనికి వెళ్లాడు. అయితే పని చేస్తున్న సమయంలో ఒక్కసారిగా గోడ మీద పడడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# 53 మంది లబ్ధిదారులకు.. సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

**: రూ.21 లక్షలకు పైగా ఆర్థిక సహాయం అందజేసిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి**



**బనగానపల్లె, మే 15 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి సహాయ నిధి (దిలీళిసీ) కింద మంజూరైన చెక్కులను రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి శుక్రవారం బనగానపల్లె క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 53 మంది లబ్ధిదారులకు మొత్తంగా రూ.21,04,380 విలువైన చెక్కులను మంత్రి చేతుల మీదుగా అందజేశారు. అనంతరం వైద్య సహాయం పొందిన బాధితుల ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి, వారి యోగక్షేమాలను మంత్రి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు కల్పతరువుగా మారిందన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేదలను ఆదుకుంటున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవతో రాష్ట్రంలో సీఎంఆర్‌ఎఫ్ సమర్థవంతంగా అమలవుతోందన్నారు. కుల, మత, ప్రాంత, పార్టీ భేదాలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎంఆర్‌ఎఫ్ అందిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు కూటమి ప్రభుత్వం కొండంత అండగా నిలుస్తోందని చెప్పారు. వైద్య చికిత్స కోసం పేదలకు కనీవినీ ఎరుగని రీతిలో సహాయం అందిస్తున్నామని తెలిపారు. అలాగే కూటమి ప్రభుత్వంలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల అభిప్రాయాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.